# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 134 పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం- 20 - మే - 2025


# పాలన చేతకాదన్నారు.. ఇప్పుడేమైంది?

- పాలమూరు ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా ఉన్నాయి
- పాలమూరు బిడ్డనని చెప్పుకోవడం నాకెంతో గర్వకారణం
- "ఇందిర సౌర గిరి జల వికాసం" పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సన్నాలకు కూడా బోనస్ ఇచ్చి రైతులను ప్రోత్సహించిన ప్రభుత్వం తమది
- పన్నుల సేకరణలో కూడా తెలంగాణ ప్రథమ స్థానం



సన్నాలకు కూడా బోనస్ ఇచ్చి రైతులను ప్రోత్సహించిన ప్రభుత్వం తమదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో "ఇందిర సౌర గిరి జల వికాసం" పథకాన్ని ప్రారంభించిన రేవంత్ రెడ్డి అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. "పాలమూరు బిడ్డనని చెప్పుకోవడం నాకెంతో గర్వకారణం. పాలమూరు వాసులకు పాలన చేతకాదన్నారు. ఇప్పుడు పన్నుల సేకరణలో కూడా తెలంగాణ ప్రథమ స్థానంలో

- మిగతా 2 లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
# వజ్రం లాంటోడు



- దేశంలోనే గొప్ప కార్యక్రమం "ఇందిర సౌర గిరి జల వికాసం పథకం"
- ముఖ్యమంత్రి రేవంత్ హృదయ అంతరాల్లోంచి ఈ పథకం ఉద్భవించం
- ప్రభుత్వంలో భాగం అవ్వడం వల్ల నా జన్మ ధన్యమైందని ఎమోషనల్
- అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూరు ఐటీడీఏ పరిధిలోని అమ్రాబాద్ మండలం మాచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. దేశంలోనే గొప్ప కార్యక్రమం "ఇందిర సౌర గిరి జల వికాసం పథకం" అని అన్నారు. జల్, జంగల్, జమీన్, భూమి కోసం, భుక్తి కోసం పోరాటం వంటి నినాదాలను చట్టంగా మారుస్తున్న ఈ

- మిగతా 2 లో

## ఆ నలుగురిని కలిపి
# విచారించాలి



- వారం రోజుల కస్టడీకి సిట్ పిటిషన్
- మరోవైపు కేసిరెడ్డి వాంగ్మూలం రికార్డ్ చేసేందుకు
- అనుమతివ్వాలని ఈడీ పిటిషన్
- దీనిపై విచారణ వాయిదా
- లిక్కర్ స్కామ్ కేసులో ఏ-1గా కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి

## విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా



- హాజరుకాని నేతలపై లోకేశ్ ఆగ్రహం
- డిప్యూటీ మేయర్ పదవి జనసేనకు కేటాయింపు
- ఎన్నికకు పూర్తి స్థాయిలో హాజరు కాని టీడీపీ కార్పొరేటర్లు...!
- చర్యలు తీసుకోవడానికి వెనుకాడవద్దన్న లోకేశ్

## ప్రభుత్వ పథకాలు, పౌరసేవల పై
# ఆకస్మిక తనిఖీలు !

- సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం
- ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు
- రేషన్, దీపం-2, ఆర్టీసీ, పంచాయతీ సేవలపై అభిప్రాయాలను పరిశీలన
- ప్రజా అభివృద్ధే లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకోవాలి



ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ క్రమంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ తరుణంలో ఏపీలో అమలవుతున్న ప్రభుత్వ పథకాల అమలు పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు రేషన్, దీపం-2, ఆర్టీసీ, పంచాయతీ సేవలపై అభిప్రాయాలను పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు, పౌరసేవల పై జూన్ 12 తర్వాత ఆకస్మిక తనిఖీలు ఉంటుందని సీఎం సూచించారు. కూటమి ప్రభుత్వం అందించే సేవల పట్ల రాష్ట్ర ప్రజలు సంతృప్తి వ్యక్తం చేయాలని అన్నారు. ప్రజా అభివృద్ధే లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. సౌకర్యాలు, సదుపాయాలు ఇంకా అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

- మిగతా 2 లో

## రైల్వే శాఖ కొత్త యాప్ 'స్వారైల్'




- దాదాపు అన్ని రైల్వే సేవలు ఒకే యాప్‌లో
- ఆధునిక ఇంటర్‌ఫేస్‌తో సులభ వినియోగం
- టికెట్ బుకింగ్, పీఎన్ఆర్, ఫుడ్ ఆర్డర్ సౌకర్యం
- లగేజీ పంపేందుకు 'లార్జ్ షిప్‌మెంట్' ప్రత్యేక ఫీచర్
- ప్రస్తుతం గూగుల్, ఆపిల్ స్టోర్‌లలో బీటా వెర్షన్ అందుబాటులో!

## బంగాళాఖాతంలో
# శక్తి తుపాను



- ఏపీ, తెలంగాణకు బిగ్ వెదర్ అలర్ట్
- వారంరోజుల పాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు
- వాతావరణ శాఖ అంచనా
- దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తమిళనాడు నుంచి ఆంధ్రప్రదేశ్ వైపు

## భారత్ ఎన్ని విమానాలు కోల్పోయింది...
# దేశానికి నిజం తెలియాలి

- జైశంకర్ మౌనంపై రాహుల్ ప్రశ్నలు
- 'ఆపరేషన్ సిందూర్' వ్యవహారంపై రాహుల్ ప్రశ్నల వర్షం
- జైశంకర్ పై మరోసారి విమర్శలు
- ఇది తప్పిదం కాదు నేరం
- రాహుల్ వ్యాఖ్యలకు మాణకం ఠాగూర్ మద్దతు



'ఆపరేషన్ సిందూర్' వివరాల బహిర్గతంపై కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. 'ఆపరేషన్ సింధూర్' సమయంలో భారత వైమానిక దళం ఎన్ని విమానాలను కోల్పోయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. జైశంకర్ ఈ విషయంపై మౌనంగా ఉన్నారని ఆరోపిస్తూ పలు ప్రశ్నలు సంధించారు. "విదేశాంగ మంత్రి జైశంకర్ వహించడం కేవలం సమాచారాన్ని వెల్లడించకపోవడం మాత్రమే కాదు. అదొక విపత్కర పరిణామం. మరోసారి అడుగుతున్నాను. పాకిస్థాన్ పై దాడుల గురించి ఆ దేశానికి ముందే తెలియడం వల్ల ఎన్ని భారతీయ విమానాలను కోల్పోయాం ఇది తప్పిదం కాదు. నేరం. దేశానికి నిజం తెలియాలి." అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. దీనికి జైశంకర్ గతంలో మాట్లాడిన వీడియోను జోడించారు.

**రాహుల్ వ్యాఖ్యలకు మాణకం ఠాగూర్ మద్దతు**

- మిగతా 2 లో

# మొదటిపేజీ తరువాయి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వజ్రం లాంటోడు



ప్రభుత్వంలో భాగం అవ్వడం వల్ల నా జన్మ ధన్యమైందని ఎమోషనల్ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వజ్రం లాంటోడని.. ఆయన హృదయ అంతరాల్లోంచి ఈ పథకం ఉద్భవించిందని భట్టి విక్రమార్క చెప్పారు. భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు. అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలని చెప్పారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, భూములే కాదు వాటిని చదును చేసేందుకు నిధులు ఇస్తున్నామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేస్తోందని, నిత్యం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనే ఈ కార్యక్రమం తెచ్చామని, తమపై చేసే అనవసర విమర్శలను కుట్రలగానే చూస్తామని అన్నారు. సంపద సృష్టిస్తాం.. సృష్టించిన సంపద పేదలకు పంచుతాం.. ఇదే తమ నినాదమని భట్టి చెప్పారు.

## ఆ నలుగురిని కలిపి విచారించాలి




ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ దూకుడు పెంచింది. విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. లిక్కర్ స్కామ్ కేసులో నిందితులైన ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గోవిందప్పను వారం రోజుల కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు సిట్ అధికారులు.ఆ నలుగురిని కలిపి విచారించాల్సిన అవసరముందని పిటిషన్ లో పేర్కొన్నారు. ఈ పిటిషన్ పై ఏసీబీ కోర్టు రేపు విచారణ జరిపే అవకాశం ఉంది. మరోవైపు కేసిరెడ్డి వాంగ్మూలం రికార్డ్ చేసేందుకు అనుమతివ్వాలని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ) పిటిషన్ వేసింది. దీనిపై విచారణ రేపటికి వాయిదా పడింది.ఏపీలో సంచలనం రేపిన లిక్కర్ స్కామ్ కేసులో కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఏ-1గా ఉన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప నిందితులుగా ఉన్నారు.మద్యం ముడుపులు, కమిషన్ వ్యవహారంలో ఈ నలుగురికి తెలిసి కొన్ని విషయాలు జరిగాయని సిట్ అధికారులు చెబుతున్నారు. అందుకే, ఆ నలుగురిని కలిపి విచారించాల్సిన అవసరం ఉందంటున్నారు. అప్పుడే ఈ కేసులో దర్యాప్తునకు అవకాశం ఉంటుందన్నారు. నలుగురు కీలక నిందితుల కస్టడీ పిటిషన్‌పై కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.మరోవైపు కేసిరెడ్డి వాంగ్మూలం రికార్డ్ చేసేందుకు అనుమతి ఇవ్వాలని విజయవాడ కోర్టులో మూడు రోజుల క్రితం పిటిషన్ వేసింది ఈడీ. ఈ పిటిషన్ ఇవాళ ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. కేసిరెడ్డి వాంగ్మూలం రికార్డ్ చేసేందుకు అనుమతివ్వాలని ఈడీ తరపు న్యాయవాదులు కోరారు. కాగా, విచారణను ఏసీబీ కోర్టు రేపటికి వాయిదా వేసింది.

## విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) డిప్యూటీ మేయర్ ఎన్నిక అనూహ్యంగా వాయిదా పడటం అధికార తెలుగుదేశం పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కార్పొరేటర్లు తగినంత సంఖ్యలో హాజరుకాకపోవడమే దీనికి కారణం. ఈ పరిణామంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు జరగాల్సిన జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నికకు మొత్తం 74 మంది సభ్యులకు గాను కేవలం 54 మందే హాజరయ్యారు. ఎన్నిక నిర్వహణకు కనీసం 56 మంది సభ్యుల కోరం అవసరం కాగా, ఇద్దరు సభ్యుల కొరత ఏర్పడింది. దీంతో అధికారులు ఎన్నికను రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే కౌన్సిల్ సభ్యులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టమైన ఆదేశాలు జారీ అయినప్పటికీ, పలువురు గైర్హాజరు కావడం గమనార్హం.ఈ పరిణామాలపై టీడీపీ అధిష్ఠానం సీరియస్‌గా దృష్టి సారించింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, ఈ ఎన్నికకు గైర్హాజరైన కార్పొరేటర్లకు తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించినట్లు సమాచారం. కొందరిపై కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడవద్దని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కీలక సూచనలు చేసినట్లు తెలిసింది.ఈ పరిణామాలపై ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ... జీవీఎంసీలో తమకు కావాల్సినంత సంఖ్యాబలం ఉందని తెలిపారు. “డిప్యూటీ మేయర్ అభ్యర్థి ఎంపిక విషయంలో నిర్ణయం తీసుకోవడంలో కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. గత రాత్రి 11 గంటలకు ఆ పదవిని జనసేన పార్టీకి కేటాయించాలని నిర్ణయించాం” అని పల్లా తెలిపారు. టీడీపీలో కూడా ఆ పదవిని ఆశించేవారు ఉన్నారని ఆయన గుర్తుచేశారు. ఎన్నిక వాయిదా పడటానికి సమన్వయ లోపం కూడా ఒక కారణమని, అందుకే ఈ ఇబ్బంది తలెత్తిందని ఆయన అంగీకరించారు. జీవీఎంసీ కౌన్సిల్‌కు సభ్యులంతా హాజరవుతారని, దీనికి తాను పూర్తి బాధ్యత వహిస్తానని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.రేపు జరగనున్న ఎన్నికకు సభ్యులందరూ హాజరై, డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రశాంతంగా ముగిసేలా చూడాలని పార్టీ శ్రేణులకు అధిష్ఠానం నుంచి గట్టి ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. ఈ పరిణామం విశాఖ రాజకీయాల్లో కొంత అలజడి సృష్టించింది.

## జూన్ 12 తర్వాత ఆకస్మిక తనిఖీలు

దీపం-2 పథకం లబ్ధిదారులకు ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము ఇచ్చే అంశంపై సీఎం పరిశీలించనున్నట్లు తెలుస్తోంది. డేటా అనలటిక్స్‌కు అన్ని శాఖల్లో అత్యంత ప్రాధన్యమివ్వాలని అధికారులకు సీఎం చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశంలో వెల్లడించారు.

## ఉపాధ్యాయ సంఘాలతో ప్రభుత్వం చర్చలు..



ఏపీలోని ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమానికి సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వారితో చర్చలు జరిపి సమస్యను సద్దుమణిగించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో విద్యాశాఖ కమిషనర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఐక్యవేదికతో ప్రభుత్వం చర్చలు సాగిస్తోంది. అయితే ఉపాధ్యాయ సంఘాలు ప్రతిపాదించిన పలు డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరిచినప్పటికీ..కొన్ని అంశాల్లో మాత్రం ఇంకా స్పష్టత రానట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వం ముందు 15 డిమాండ్లను ఉంచినట్టు తెలుస్తోంది. వాటిలో ముఖ్యంగా ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత, పీఆర్సీ, పదోన్నతులు, స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లు, సహా మరి కొన్ని అంశాలు ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఉపాధ్యాయ సంఘాలు పెట్టిన చాలా డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరించినప్పటికీ.. ప్రధాన డిమాండ్లైన ఫౌండేషన్ స్కూల్స్ రద్దు, బదిలీల మార్గదర్శకాల్లో సవరణలు, ఇంగ్లీష్ మీడియం అమలు విషయంలో ఉపాధ్యాయ సంఘాల పట్టుపట్టాయి. హై స్కూల్ లలో 45 మంది విద్యార్థులు దాటిన తరగతులకు రెండో సెక్షన్ పెట్టే అశంతో పాటు సమాంతర మాధ్యమంగా తెలుగు మీడియంలో కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ మూడు అంశాలపై ప్రభుత్వం సానుకూల వైఖరి ప్రకటించాల్సిందే అని ఉపాధ్యాయ సంఘాలు పట్టుబట్టాయి. ఈ మూడు అంశాలపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నందున తమకు నేరుగా మంత్రి నారా లోకేష్ తో సమావేశం ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ప్రభుత్వాన్ని కోరుతుంది.

# భారత్ ఎన్ని విమానాలు కోల్పోయింది దేశానికి నిజం తెలియాలి

### మొదటిపేజీ తరువాయి



మరోవైపు, రాహుల్ గాంధీ వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎంపీ మాణకం ఠాగూర్ సమర్థించారు. “2025 మే 17న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఒక నిర్దిష్టమైన ప్రశ్నను అడిగారు. పాక్ కు భారత్ చేసే దాడుల గురించి ముందుగానే తెలుసు కాబట్టి మనం ఎన్ని భారతీయ విమానాలను కోల్పోయాం? ఏ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలోనైనా ప్రతిపక్షాలు జాతీయ భద్రత విషయాలను లేవనెత్తినప్పుడు మంత్రులు స్పందించాల్సిన బాధ్యత ఉంటుంది. అయినప్పటికీ విదేశాంగ మంత్రి జైశంకర్ మౌనంగా ఉన్నారు. ఈ నిశ్శబ్దం తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతుంది. పాక్ కు ఆపరేషన్ సిందూర్ గురించి ముందుగానే ఎందుకు సమాచారం ఇచ్చారు ఈ కార్యాచరణ గోప్యత ఉల్లంఘనకు ఎవరు అధికారం ఇచ్చారు? దీని కారణంగా మన సాయుధ దళాలు ఎలాంటి పరిణామాలను ఎదుర్కొన్నాయి? ఇది దౌత్యపరమైన విషయం కాదు. శత్రువుకు ముందస్తు సమాచారం ఇవ్వడం నేరం. దేశానికి నిజం తెలియాలి” అని మాణికం ఠాకూర్ ఎక్స్?లో పోస్ట్ చేశారు.

**గతంలోనూ ఆరోపణలు**

పాక్ ఉగ్రవాద వ్యవస్థలపై గురిపెట్టిన విషయాన్ని ఆపరేషన్ సిందూర్ మొదలుపెట్టడానికి ముందే కేంద్ర సర్కారు ఆ దేశానికి చెప్పి తప్పు చేసిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శనివారం విమర్శించారు. పాక్‌పై దాడి గురించి ఆ దేశానికి ముందే సమాచారం ఇవ్వడం నేరమని ఆరోపించారు. దాడుల గురించి పాక్?కు ముందే సమాచారం ఇచ్చినట్లు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ బహిరంగంగా అంగీకరించారని చెప్పారు. వారికి అలా వెల్లడించడానికి ఎవరు అధికారం ఇచ్చారని, దాని ఫలితంగా ఈ ఆపరేషన్లో భారత వాయుసేన ఎన్ని విమానాలు కోల్పోయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రశ్నల వర్షం కురిపించారు. దీనికి జైశంకర్ వ్యాఖ్యల వీడియోను జోడించారు.

**ఆ వీడియోలో జైశంకర్ ఏమన్నారంటే?**

ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేయడానికి ముందు పాక్ కు సమాచారం ఇచ్చినట్లు జైశంకర్ చెప్పినట్లు వీడియోలో ఉంది. “ఆపరేషన్ ప్రారంభంలో తాము పాక్ కు ఒక సందేశాన్ని పంపించాం. పాక్ ఉగ్రవాద స్థావరాలపై దాడి చేస్తున్నామని, పాక్ సైనిక స్థావరాలపై కాదని చెప్పాం. ఈ దాడుల్లో జోక్యం చేసుకోకుండా పాక్ ఆర్మీ బయట నిలబడే అవకాశం ఉంది. ఆ మంచి సలహాను పాక్ పట్టించుకోలేదు” అని జైశంకర్ వ్యాఖ్యానించారు.

**ఖండించిన విదేశాంగ శాఖ**

అయితే రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై భారత విదేశాంగ శాఖ ఇప్పటికే క్లారిటీ ఇచ్చింది. ఈ వ్యాఖ్యలు వాస్తవాలను పూర్తిగా తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఖండించింది. ఆపరేషన్ సిందూర్ మొదలైన తొలి దశలో చేసిన హెచ్చరికను, ఆపరేషన్‌కు ముందు చేసినట్లు ఆరోపించడం తప్పుడు వ్యాఖ్యగా పేర్కొంది.

# బంగాళాఖాతంలో శక్తి తుపాను




### మొదటిపేజీ తరువాయి

దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తమిళనాడు నుంచి ఆంధ్రప్రదేశ్ వైపు కదులుతోంది. రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో ఇది తుపానుగా మారనుంది. దీనికి శక్తి తుపాను అని పేరు పెట్టారు. దీంతో ఇవాల్టి నుంచి ఒక వారం రోజుల పాటు ఏపీ, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.వారంరోజుల పాటు ఏపీ, తెలంగాణసహా దక్షిణాది రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, పిడుగులు పడే అవకాశం కూడా ఉందని, వర్షం పడే సమయంలో చెట్ల కిందకు వెళ్లకూడదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.ఏపీలో ఇవాళ ఉదయం నుంచి సాయంత్రం వరకూ వాతావరణం మేఘావృతం అయ్యి ఉంటుంది. సాయంత్రం రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. విజయనగరం, పార్వతీపురం మన్యం, ఏలూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే, ఆయా జిల్లాల్లో పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.తెలంగాణలో ఇవాళ అక్కడక్కడా భారీ వర్షం కురుస్తుందని ఐఎండీ తెలిపింది. సాయంత్రం 5గంటల తరువాత పశ్చిమ తెలంగాణలో వర్షం మొదలై రాతంత్రా కురిసే అవకాశం ఉంది. గద్వాల్, మహబూ నగర్, నిజామాబాద్, బెల్లంపల్లి, జగిత్యాల ఇలా కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే, గాలి వేగాన్ని బట్టి వర్షం పడే ప్రాంతాలు మారే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు రాబోయే మూడు రోజుల్లో తెలంగాణలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాగల మూడు రోజులలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుండి ఐదు డిగ్రీలు తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

# పాలన చేతకాదన్నారు.. ఇప్పుడేమైంది ?

### మొదటిపేజీ తరువాయి



ఉంది. ఇప్పుడు తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు పేదల ఇళ్లకు వెళ్లి సన్నబియ్యం తింటున్నారు. మీరంతా సన్నబియ్యం తింటున్నారా? లేదా?” అని రేవంత్ రెడ్డి అడిగారు.నల్లమల డిక్లరేషన్‌ను ప్రకటిస్తూ.. “ఎవరో నాయకుడు వచ్చి నల్లమలను అభివృద్ధి చేయాలని అనేవారు. ఇప్పుడు నేను సీఎంగా నల్లమల నుంచి మాట్లాడుతుంటే నా గుండె ఉప్పొంగిపోతోంది. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఈ ప్రాంత రుణం తీర్చుకుంటున్నాం. నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచించాలి.నల్లమల ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని సహచర మంత్రిని కోరుతున్నా. ఒకప్పుడు పోడు భూములు పోరుభూములుగా మారాయి. దేశంలో ఎన్నో ప్రాజెక్టులను పాలమూరు బిడ్డలు కట్టారు. పాలమూరు ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా ఉన్నాయి” అని రేవంత్ రెడ్డి చెప్పారు.“మహాలక్ష్మి పథకం ద్వారా ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అందిస్తున్నాం. అప్పట్లో ఆడబిడ్డలు వారి అమ్మగారి ఇంటికి వెళ్లాలన్నా, అమ్మవారిని దర్శించుకోవాలన్నా ఇంటి ఆయన (భర్త) దగ్గర చెయ్యి చాపాల్సిన పరిస్థితి. ఇప్పుడు ఇంటాయన ఆఫీస్ కి పోతే అమ్మవారి దర్శనం చేసుకుని, అమ్మగారి ఇంటికి పోయి పలకరించి మళ్లీ సాయంత్రానికి ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ఇంటికి వచ్చే ఏర్పాట్లను చేశాం. ఈ 16-17 నెలల్లో దాదాపుగా 5500 కోట్ల రూపాయలు ఆడబిడ్డల ఉచిత బస్సుకు మనం ఖర్చు పెట్టాం. ఇదే కాదు ఇప్పుడు సోలార్ పంపు సెట్లు పెట్టుకున్నాం. ఇక్కడ సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాం” అని రేవంత్ రెడ్డి చెప్పారు.

# రైల్వే శాఖ కొత్త యాప్ ‘స్వరైల్’




### మొదటిపేజీ తరువాయి

భారతీయ రైల్వే ప్రయాణికులకు మెరుగైన, ఆధునిక సేవలను అందించే దిశగా ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) ఒక కీలక ముందడుగు వేసింది. కొన్ని నెలల క్రితమే నిశ్శబ్దంగా ‘స్వరైల్’ పేరిట ఒక సరికొత్త రైల్వే యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (క్రిస్) అభివృద్ధి చేసిన ఈ యాప్‌ను ‘సూపర్ యాప్’గా పేర్కొంటున్నారు. ఇప్పటివరకు ఐఆర్‌సీటీసీ అందిస్తున్న దాదాపు అన్ని రకాల సేవలను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ యాప్ ప్రత్యేకత. పాత ఐఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్ యాప్‌తో పోలిస్తే ఇది ఎన్నో ఆధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకుంది.ప్రస్తుతం ఈ ‘స్వరైల్’ యాప్ గూగుల్ ప్లే స్టోర్ మరియు ఆపిల్ యాప్ స్టోర్‌లలో డౌన్‌లోడ్ చేసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఇది ఇంకా బీటా దశలోనే ఉన్నప్పటికీ, వినియోగదారులు తమ పాత ఐఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్ ఖాతా వివరాలతో లాగిన్ కావచ్చు లేదా కొత్త ఖాతాను సృష్టించుకోవచ్చు.టికెట్ బుకింగ్ నుంచి ఇతర సేవల వరకు అన్నీ సులువే ‘స్వరైల్’ యాప్ ద్వారా రిజర్వ్, అన్ రిజర్వ్ మరియు ప్లాట్‌ఫాం టికెట్లను సులభంగా బుక్ చేసుకోవచ్చు. ఇందుకోసం ఇకపై పొడవైన క్యూలలో నిలబడాల్సిన అవసరం లేదు. రిజర్వ్ లేదా అన్ రిజర్వ్ టికెట్ బుక్ చేసుకోవాలంటే, యాప్‌లో సంబంధిత ఆప్షన్‌ను ఎంచుకుని, ప్రయాణ ప్రారంభ, గమ్యస్థాన వివరాలు, తేదీ, ప్రయాణ తరగతిని ఎంటర్ చేస్తే సరిపోతుంది. ‘సెర్చ్’ బటన్ నొక్కగానే, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లో మాదిరిగానే అందుబాటులో ఉన్న రైళ్ల జాబితా కనిపిస్తుంది.ఈ యాప్ కేవలం టికెట్ బుకింగ్‌కే పరిమితం కాలేదు. పాత రైల్వే యాప్‌లతో పోలిస్తే ‘స్వరైల్’ చాలా ఆధునిక ఇంటర్‌ఫేస్‌ను కలిగి ఉంది. దీనివల్ల వినియోగదారులు తాము కోరుకున్న సేవలను సులభంగా, తక్కువ క్లిక్స్‌తో పొందవచ్చు. చాలా బ్యాంకింగ్ యాప్‌లలో ఉన్నట్లుగానే, ఐఫోన్ యూజర్లు ఫేస్ ఐడీ ద్వారా, ఆండ్రాయిడ్ యూజర్లు ఫింగర్‌ప్రింట్ సెన్సార్ ద్వారా లాగిన్ అయ్యే సౌకర్యం కూడా ఉంది.యాప్ హోమ్ స్క్రీన్‌పై రైళ్లను వెతకడం, పీఎన్ఆర్ స్టేటస్ తనిఖీ చేసుకోవడం, మీ కోచ్ ఎక్కడుందో తెలుసుకోవడం, రైలును ట్రాక్ చేయడం, ఆహారం ఆర్డర్ చేసుకోవడం, రైల్వే అధికారుల సహాయం కోరడం, ఫీడ్‌బ్యాక్ ఇవ్వడం, టికెట్ రీఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవడం వంటి అనేక ఆప్షన్లు కేవలం ఒక్క ట్యాప్‌తో అందుబాటులో ఉంటాయి. అంటే, ఇకపై వేర్వేరు యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకోవాల్సిన లేదా సంక్లిష్టమైన యూజర్ ఇంటర్‌ఫేస్‌లో ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు. తరచూ ప్రయాణించే వారికి బుకింగ్‌లను నిర్వహించడం కష్టంగా ఉంటే, ‘స్వరైల్’ యాప్‌లోని ‘మై బుకింగ్స్’ విభాగం గత, భవిష్యత్ రైల్వే బుకింగ్‌లన్నింటినీ సులభంగా చూసుకునే వీలు కల్పిస్తుంది.

**లగేజీ పంపేందుకు ప్రత్యేక సౌకర్యం**

ఈ యాప్‌లో ‘లార్జ్ షిప్‌మెంట్ సర్వీసెస్’ అనే ఒక ప్రత్యేక ఫీచర్ కూడా ఉంది. దీన్ని యాక్టివేట్ చేసుకోవడానికి, యాప్ దిగువన ఉన్న మెనూ బటన్‌పై ట్యాప్ చేసి, కుడివైపు బార్‌లోని “షో/హైడ్ సర్వీసెస్” ఆప్షన్‌ను ఎంచుకుని, “లార్జ్ షిప్‌మెంట్ సర్వీసెస్” టోగుల్‌ను ఆన్ చేయాలి. ఆ తర్వాత హోమ్ ట్యాబ్‌కు వెళితే, ప్లాన్ షిప్‌మెంట్, ట్రాక్ షిప్‌మెంట్, ఫ్రైట్ కాలిక్యులేటర్, ఫ్రైట్ టెర్మినల్స్, ఫ్రైట్ రూట్స్ వంటి కొత్త ఆప్షన్లు కనిపిస్తాయి. తరచూ ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి లగేజీ పంపాల్సిన వారికి ఈ ఫీచర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

# సంపాదకీయం

## దేశవ్యాప్త జనాభా లెక్కల సేకరణలో కులగణనను చేర్చేనా..?

భారతదేశం బ్రిటీష్ వారి ఆధీనంలో ఉన్నప్పుడు 1931లో జనాభా లెక్కలతో పాటు కులాల వారీగా లెక్కలు తీశారు. 94 సంవత్సరాల అనంతరం మొదటి సారిగా భారత ప్రభుత్వం ఈసారి జనాభా లెక్కలతో పాటు కులగణను కూడా చేపడుతామని ప్రకటించింది. ఈ కులగణన "సమాజం ఆర్థికంగా, సామాజికంగా బలంగా మారుతుందని, దేశ ప్రగతికి ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగటానికి ఉపయోగపడుతుందని " కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. జనాభా గణన ఎప్పుడు జరుగుతుందనేది ఇంకా వివరాలు రాలేదు. 2021 లో జరగాల్సిన జనాభా లెక్కల సేకరణ ఇంకా జరగలేదు. ఈ లెక్కల్లో జరగబోయేది ఏమిటి..? వెనుక బడిన సమూహాలు పెరుగుతయా? విభజన మరింత పెరుగుతుందా ? బీహర్‌లో కులగణల లోచేపట్టగా, అక్కడి అట్టడుగు వర్గాలలో గతంలో ఉన్నవారికంటే ఎక్కువ ఉన్నట్లు లెక్కలు తేలితే ప్రభుత్వం వారి రిజర్వేషన్ కోటాను పెంచవచ్చు. 2024 జాతీయ ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలలో పెరుగుతున్న అసంతృప్తి ప్రతిపక్ష పార్టీలకు ఉత్తేజిత పరిచింది. కులాల ప్రస్తావన లేకుండా ఎన్నికల్లో పాల్గొన్న పార్టీలకు పార్లమెంట్ సభ్యుల సంఖ్య తగ్గిపోవడానికి ఇదొక కారణమైపోయింది. మైనారిటీలో పడిపోయారు. 2023లో చాలా రాష్ట్రాల్లో కుల సర్వేలు నిర్వహించారు. గతంలో కంటే అణగారిన కులాలలో చాలా ఎక్కువ మంది ఉన్నారని తేలింది. 2011 లో రాష్ట్రం లో ఒక కుబీల సర్వే జరిగింది. దాని పూర్తి ఫలితాలను బహిరంగ పరచలేదు. 2014 అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఒక రోజు సర్వే పేరిట రాష్ట్రమంతటా సెలవుదినంగా ప్రకటించి, అందర్నీ ఇళ్లలోనే ఉండాలనే నిబంధన విధించి, ప్రభుత్వ ఉద్యోగులతోనే సమగ్ర సర్వే ఒకటి నిర్వహించింది. కానీ దాని ఫలితాన్ని బహిర్గత పరచలేదు. ఆ డాటాను దేనికి వాడుకున్నారో కూడా చెప్పలేదు. 2014 అనంతరం తెలంగాణలో మరో మూడు సర్వే లు జరిగాయి. అన్నీ సమగ్ర అన్నారు. నిజానికి అన్ని అసమగ్రమే. గణాంకాలు ఒకదానితో మరొకటి సరిపోలక వివాదాస్పదమైంది. ఇంటి పన్ను, కరెంటు బిల్లు, వాటర్ బిల్లు కచ్చితంగా అన్నీ ఇళ్ళలో వసూలు చేసే ప్రభుత్వాలు కులగణను ఆ స్థాయిలో ఎందుకు చేయలేకపోతుంది ? 12 ఏళ్లలో కొత్త రేషన్ కార్డు ఇవ్వలేకపోయారు. గతంలో ఇలాంటి సర్వే లు ప్రభుత్వ ఉద్యోగులు చేసేవారు. ఇప్పుడు అంతా ఔట్ సోర్సింగే ఒక ప్రధాన కాంట్రాక్టర్ అతని క్రింద మరో సబ్ కాంట్రాక్టర్ వారి కింద ఎలాంటి యోగ్యత లేని పేరుకూడా సరిగ్గా రాయలేని ఏమ్యూనిరేటర్లు. సర్వేలో చాంతడంత కలెక్ట్ చేసే అంశాలు ఐదు పదుల అంశాలు పేరుకి కులగణన. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే. ఎమ్యూనరేటర్లు వాటిని పలకలేక, అడగలేక నాలుగు, అయిదు ప్రశ్నలతో ముగించేవారు. కొన్ని చోట్ల ఆస్తుల వివరాలు అడుగుతున్నారని జవాబు ఇవ్వలేక ఇంటి వాళ్ళు వచ్చిన వారిని తిప్పి పంపారు. ఇక ఎమ్యూనరేటర్లు ప్రతి ఇంటికి తిరగకుండా అక్కడక్కడ పని చేసుకుని వెళ్లిపోయేవారు. అందుకే ఏ సర్వే కూడా అధికారికం కాలేకపోయాయి. కులం అంటే ఎన్నికల ప్రచార అస్త్రం కాకూడదు. ఎటువంటి పక్షపాతం లేకుండా ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బాధ్యతగా చెయ్యాల్సిన సర్వే ఇది. భారతదేశంలో కుల వ్యవస్థ హిందూ గ్రంధాలలో మూలాలను కలిగి ఉంది. చారిత్రకంగా జనాభాలో సోపానక్రమంలో క్రమబద్ధీకరించబడింది. ఇది ప్రజల వృత్తులను నిర్వచించింది. వారు ఎక్కడ నివసించాలి, జన్మించిన కుటుంబ పరంగా ఎవరిని వివాహం చేసుకోవాలి, ఉమ్మడి ప్రదేశాల్లో ఏ బావిలో నీరు తాగాలి, వందల ఏళ్లుగా కోట్లాదిమంది కి ఈ కుల వ్యవస్థ జీవితాన్ని నిర్దేశిస్తుంది. విద్య నుండి ఉద్యోగావకాశాల వరకు. గ్రామాల నుండి పట్టణాల వరకు, అక్కడి నుంచి విదేశాల వరకు. అంటరానితనం దేశమంతా విస్తరించి ఉంది. 1947 స్వాతంత్రానంతరం అంటరాని తనాన్ని, కులవివక్షను రద్దుచేసి, అలా పాటించినవారిపై, క్రిమినల్ కేసులు నమోదు చేసే కఠినమైన చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చింది. 'జనాభా లెక్కల్లో కులగణనను లెక్కించకుండా నిలిపివేయాలనే నిర్ణయం కూడా, ఈ కులవివక్షను అంతం చేసే ' లక్ష్యం తోనే జరిగింది. ఉద్యోగాలలో 50 శాతం అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం కూడా ఇందులో భాగమే. కుల వివక్ష మొదలై శతాబ్దాలు గడుస్తున్నా.. ఎందరో సంస్కర్తలు ఈ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన, ఈ కుల జాడ్యాన్ని తగ్గించలేకపోయారు. ఇప్పుడు ఆధునిక జీవనంలో ఇంకా వెర్రి తలలు వేస్తున్నది. కులం పేరుతో కుల సంఘాలు గ్రామాలలో, బస్తిలలో పనిచేసే స్థలాల్లో, ఒక చోట ఏమిటి ప్రతి చోట ఈ కుల సంఘాలు వెలిసి.. వర్గాల మధ్య అడ్డుగోడలు పెంచుతున్నాయి. ప్రపంచంలోని 190 పైగా దేశాలలో ఈ కుల వ్యవస్థ లేదు. అయితే భారతీయులు వెళ్ళిన చోటల్లా అక్కడ కుల సమూహాలు ఏర్పడుతున్నాయి. అది క్రైస్తవులను, ముస్లింలను, బుద్ధులను, జైనులను ఎవరిని వదలలేదు. ఇలాంటి సమయాల్లో కులగణన కులాన్ని నిర్మూలించటానికి, ఆ కులాల్లో వారికి సదుపాయాలు పెంచి ఓటు బ్యాంక్ పెంచుకోవటానికా ? ఎవరు ఎలా ఉపయోగించుకున్నా, ఈ సర్వే ఖచ్చితమైన కులాల సంఖ్యను తేల్చగలిగితే విజయం సాధించినట్లే.

# చీకటి వెలుగులు



ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఆలయాలు ఉన్నాయి. ఎన్నో మతాలు ఉన్నాయి. ఎన్నో ఆరాధనా పద్ధతులు ఉన్నాయి. ఆలయాల తొలి ఆనవాళ్లు క్రీస్తుపూర్వం పన్నెండువేల ఏళ్లనాటివి. దాదాపు అన్ని మతాలూ దైవభక్తిని ప్రబోధించేవే! జ్ఞానమార్గాన్ని బోధించిన మతాలు లేకపోలేదు గాని, జనాలను భక్తిపారవశ్యం ఆకట్టుకున్నంతగా జ్ఞానం ఆకట్టుకున్న దాఖలాలు తక్కువ. భాషలు పుట్టి, లిపులు ఏర్పడి, సమాచారాన్ని శిలల మీద, మట్టి పలకల మీద, లోహపు రేకుల మీద, ఆకుల మీద నిక్షిప్తం చేయడం మొదలుపెట్టిన తర్వాత గాని ప్రపంచంలో జ్ఞానవ్యాప్తి మొదలు కాలేదు. మనుషులకు అక్షరజ్ఞానం అబ్బిన తర్వాత తమకు తెలిసిన సమాచారాన్ని తమకు దొరికిన సాధనాలను ఉపయోగించుకుంటూ లిఖితపూర్వకంగా నిక్షిప్తం చేయడం మొదలుపెట్టారు. చరిత్రలో తొలినాటి రచనల ఆనవాళ్లు క్రీస్తుపూర్వం నాలుగో సహస్రాబ్ది నాటివి.మానవాళి జ్ఞానయానానికి అవి తొలి మైలురాళ్లు. భక్తిపారవశ్యం ఒకవైపు, జ్ఞానయానం మరోవైపు మానవాళి మనుగడను ఆది నుంచి నిర్దేశిస్తూనే ఉన్నాయి. సామాజిక, తాత్త్విక, శాస్త్ర, సాంకేతిక పురోగతికి ఎందరో జ్ఞానులు బాటలు వేశారు. లోకమంతటా తమ జ్ఞానకాంతులను ప్రసరించారు. వినువీథిలో ఒకవైపు సూర్యుడు సహా అసంఖ్యాక నక్షత్రాలు నిరంతరం వెలుగులను వెదజల్లుతున్నా, మరోవైపు చీకటి నిండిన కృష్ణబిలాలు కూడా ఉన్నాయి. అలాగే ఈ లోకంలో ఒకవైపు జ్ఞానులు ప్రసరించిన జ్ఞానకాంతులు ఉన్నా, మరోవైపు మౌఢ్యాంధకారం కూడా అంతే గాఢంగా ఉంది. మానవాళిలో మౌఢ్య నిర్మూలనమనేది ఇప్పటికీ నెరవేరని కలగానే మిగిలింది. 'మతములన్నియు మాసిపోవును/ జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును' అని గురజాడ ఆకాంక్షించారు. ఇప్పటి పరిస్థితులను గమనిస్తే, ఆయన ఆకాంక్ష నెరవేరడానికి ఇంకెన్ని యుగాలు పడుతుందో చెప్పడం కష్టం. ఆరాధించే వాటికి ఆలయాలను నిర్మించుకోవడం అనాది సంస్కృతి. దేవాలయాలను, ప్రార్థనాలయాలను నిర్మించుకున్న మనుషులు అక్కడితో ఆగిపోలేదు. ఆరాధ్య నటీనటులకు, నాయకులకు సైతం ఆలయాలను నిర్మించే స్థాయికి పరిణామం చెందారు. ప్రపంచంలో మౌఢ్యం శ్రుతిమించి మితిమీరిన కాలాల్లో సమాజాన్ని సంస్కరించడానికి ఎందరో సంస్కర్తలు ప్రయత్నించారు. జ్ఞానకాంతులతోనే మౌఢ్యాంధకారం పటాపంచ లవుతుందని గ్రహించి, జ్ఞానవ్యాప్తికి కృషి చేశారు. ఒక తరం నుంచి మరో తరానికి జ్ఞానసంపదను అందించడానికి గ్రంథాలయాలను నెలకొల్పారు. ప్రపంచంలోని తొలి గ్రంథాలయం క్రీస్తుపూర్వం మూడో సహస్రాబ్దిలో ఏర్పడింది. ఇప్పటి సిరియాలోని టెల్ మార్డిక్ గ్రామంలో ఉందది. 'ది రాయల్ లైబ్రరీ ఆఫ్ ఎబ్లా' అనే ఈ గ్రంథాలయం తొలి జ్ఞాననిధి. ఇందులో ఇరవైవేల మట్టిపలకలపై ఉన్న రాతలు చెక్కుచెదరకుండా ఉన్నాయి. ఇది ద్విభాషా గ్రంథాలయం కావడం ఇంకో విశేషం. సుమేరియన్, ఎబ్లాయెట్ భాషలలో చిత్రలిపిలో రాసిన రాతలు ఆనాటి సామాజిక, వాణిజ్య, విద్యాపరమైన పరిస్థితులకు సాక్షీభూతంగా నిలిచి ఉన్నాయి. ఈ మట్టిపలకల్లో కొన్ని ఇప్పుడు సిరియాలోని డెమాస్కస్, అలెప్పో తదితర నగరాల్లోని మ్యూజియంలలో ఉన్నాయి. ప్రాచీనకాలంలో మన ఉపఖండ భూభాగంలోనూ నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాల్లో గ్రంథాలయాలు ఉండేవి. ఇప్పుడు వాటి శిథిలావశేషాలు తప్ప ఆనాటి జ్ఞానసంపద ఏదీ మిగిలి లేదు. పురాతన గ్రంథాలయాలు ఏర్పడిన కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా మూఢాచారాలు కూడా విస్తృతంగా ఉండేవి. ఆ తర్వాత కాలంలో చాలా మార్పులు జరిగాయి. జాన్ గూటెన్‌బర్గ్ రూపొందించిన ముద్రణ యంత్రం పుస్తకాల రూపురేఖలను మార్చేసింది. ఆధునిక పుస్తకాలకు అంకురారోపణ చేసింది. పారిశ్రామిక విప్లవ కాలంలో పుస్తకాల ముద్రణ పెరగడం మొదలైంది. వలస పాలనలు మొదలవడంతో ప్రజలకు బహుభాషా పరిచయం ఏర్పడి, సమాచార ఆదాన ప్రదానాలు ఊపందుకున్నాయి. బ్రిటిష్ హయాంలో మన దేశంలో నాటి కలకత్తా నగరంలో 'ఏషియాటిక్ సొసైటీ లైబ్రరీ' పేరుతో తొలి ఆధునిక గ్రంథాలయం 1781లో ఏర్పడింది. అప్పటికి సతీసహగమన దురాచారంపై ఇంకా నిషేధం విధించలేదు. మన తెలుగునేల మీద 1886లో తొలి ఆధునిక గ్రంథా లయాన్ని విశాఖపట్నంలో మంతిన సూర్యనారాయణమూర్తి నెలకొల్పారు. అప్పటికి కన్యాశుల్కం దురాచారం తీవ్రంగా ఉండేది. స్వాతంత్ర్యోద్యమ కాలంలోనే అయ్యంకి వెంకటరమణయ్య నేతృత్వంలో గ్రంథాలయోద్యమం కూడా మొదలైంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక అనేక మార్పులు జరిగాయి. ఎంతో అభివృద్ధి జరిగింది. ప్రజల్లో అక్షరాస్యత పెరిగింది. పత్రికలు, అధునాతన ప్రసార మాధ్యమాలు విస్తృతంగా అందుబాటులోకి వచ్చాయి. అయినా, జనాల్లో మౌఢ్యం పూర్తిగా అంతరించలేదు. ఇప్పటికీ మన దేశంలో గ్రంథాలయాల కంటే దేవాలయాలు, ప్రార్థనాలయాలే ఎక్కువ. వైజ్ఞానికాభివృద్ధి ఫలితంగా అందివచ్చిన సాంకేతికత సాధనాలను కూడా వ్యర్థవినోదానికి వినియోగించుకోవడంలో మన జనాలు అపార ప్రజ్ఞాధురీణులు. మౌఢ్య ప్రాబల్యం ఎంతగా పెరుగుతున్నా, జ్ఞానారాధకులు అంతరించిపోలేదు. అందుకు నిదర్శనమే కేరళలోని కాసర్‌గోడ్ జిల్లా కంబళూరులో వెలసిన పుస్తకాలయం. పుస్తకమే ఇందులోని దేవత. పుస్తకాలే ప్రసాదం. 'జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును' అనే ఆకాంక్షను వెలిగించడానికి ఇదొక ఆశాదీపం.

# ఇది స్టేట్ ఫ్యాక్షనిజం కాదా?



ప్రభుత్వ యంత్రాంగంలో ముఠా తత్వాన్ని ప్రవేశపెడితే ఎలా ఉంటుంది? అచ్చంగా నేటి ఆంధ్రప్రదేశ్ పరిపాలన మాదిరిగా ఉంటుంది. కక్షలూ, కార్పణ్యాలూ, ప్రత్యర్థుల వేటలే ప్రధానాంశాలుగా సర్కారు ఎజెండాను ఆక్రమించాయి. ప్రజా శ్రేయస్సు గురించి మాట్లాడడం కూడా ఇప్పుడు అప్రకటిత నిషేధిత జాబితాలో చేరిపోయినట్టుంది. ఏలినవారిచ్చిన హామీల అమలు గురించి ప్రశ్నించడం కూడా నేరమైపోతున్నది. కేసుల బెత్తం కళ్లెర్రజేస్తున్నది. జైళ్లు నోళ్లు తెరుస్తున్నాయి. వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళి, నందిగం సురేశ్, సుధారాణి, కృష్ణవేణి, రవీందర్‌రెడ్డి... ఇలా ఎంతమంది గొంతుకలపైకి ఫ్యాక్షన్ సర్కార్ పంజా విసిరిందో చూస్తూనే ఉన్నాము. అస్మదీయ బూతు జాగిలాలు మాత్రం ఎంతయినా పెట్రేగిపోయే వెసులు బాటును కల్పించారు. మొక్కుబడిగా ఒక్క పచ్చి బూతు జాగి లాన్ని అత్తారింటికి పంపినట్టు ఓ నాలుగు రోజులు లోపలికి పంపించి, సగౌరవంగా విడిచిపెట్టేశారు. ఈ బూతుశ్రీ కంటే కరుడుగట్టిన తీవ్రవాదులా... వంశీ, పోసాని, నందిగం వగైరాలు? కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కాకముందే చంద్రబాబు అరెస్టుకు ప్రతీకారం తీర్చుకోవాలన్న దుగ్ధ ప్రభుత్వ యంత్రాంగంలో కనిపిస్తున్నది. యెల్లో మీడియాలో జ్వలిస్తు న్నది. అందుకు అవకాశమున్నదా అనే మీమాంస అవసరం లేదు. తాము కోరుకున్నట్టుగా కేసులు రాసుకోవడానికి గత ప్రభుత్వం అమలుచేసిన మద్యం పాలసీని ఎంచుకున్నారు. నిజానికి జగన్ ప్రభుత్వ పాజిటివ్ అంశాల్లో మద్యం పాలసీ కూడా ఒకటి. ఒక పాజిటివ్ అంశాన్ని నెగెటివ్ కోణంలో చూపెట్టడానికి రోజుకో సారా మజిలీ కథను, పూటకో పుక్కిటి పురాణాన్ని ప్రభుత్వ యంత్రాంగం వండి వార్చడం, యెల్లో మీడియా వడ్డించడం ఒక దైనందిన దైవకార్యంగా చేపట్టినట్టు కనిపిస్తున్నది. తాజాగా రిమాండ్ రిపోర్టుల పేరుతో వెలువ రిస్తున్న ఫిక్షన్ సాహిత్యంతో కొంతమందినైనా గందరగోళానికి గురి చేయాలనే ఉద్దేశం కనిపిస్తున్నది. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేసిన మద్యం విధా నంలో గందరగోళానికి గురి కావలసినంత సంక్లిష్టత ఏమీ లేదు. సామాన్యుడికి కూడా అర్థమయ్యే సులభమైన విధానం అది. మద్యం మహమ్మారి విష ప్రవాహానికి సంసారాలు ఛిద్రమవు తున్నాయనే మహిళల ఆక్రందనను 'పాదయాత్ర' సందర్భంగా జగన్ గమనించారు. దీనికి ముగింపు పలకడం కోసం మద్య నిషేధం విధించాలనే ఆలోచన చేశారు. అయితే గత అనుభవాల దృష్ట్యా ఎకాయెకిన నిషేధించడం సాధ్యమయ్యే పని కాదని, ఆచరణాత్మక పద్ధతిలో దశలవారీ నిషేధాన్ని ఎంచుకున్నారు. మద్యం షాపుల సంఖ్యను తగ్గించారు. లాభాపేక్షతో దొంగ చాటు అమ్మకాలు, కల్తీ వంటివి జరగకుండా ప్రైవేట్ వ్యాపా రాన్ని తొలగించి ప్రభుత్వ పరిధిలోకి అమ్మకాలను తీసు కొచ్చారు. ఫలితంగా 43 వేల బెల్ట్‌షాపులను విజయవంతంగా మూసివేయడం సాధ్యపడింది. విచ్చలవిడిగా మద్యం తయారీని నిరుత్సాహపరచడానికి ఒక్క డిస్టిలరీకి కూడా కొత్తగా అనుమతి నీయలేదు. మద్యం దుకాణాల సంఖ్యను కూడా గణనీయంగా పది శాతం కంటే ఎక్కువగానే తగ్గించారు. వాటికి అనుబంధంగా ఉండే పర్మిట్ రూములూ మూతపడ్డాయి. దుకాణంలో అమ్మ కాలు జరిగే సమయాన్ని తగ్గించి, రాత్రి 9 గంటలకే మూసే శారు. టీడీపీ హయాంలో అనధికారికంగా 24 గంటలూ మద్యం అమ్మకాలు సాగేవి. వ్యాపారులంతా టీడీపీ అనుయాయులే కనుక, పైదాకా మామూళ్లు ఇచ్చేవారే కనుక ఈ వేళల నియంత్రణ సాధ్యం కాలేదు. జగన్ ప్రభుత్వ చర్యల పర్యవసానంగా మద్యం విక్రయాలు గణనీయంగా పడిపోయాయి. చంద్రబాబు సర్కార్ చివరి సంవత్సరంలో (2018%-%2019) ఐఎమ్ఎఫ్ఎల్, బీర్లు కలిపి 6 కోట్ల 61 లక్షల కేసుల అమ్మకాలు జరిగితే, జగన్ ప్రభుత్వ చివరి సంవత్సరానికి (2023%-%24) 4 కోట్ల 44 లక్షలకు పడిపోయింది. అంటే అమ్మకాల్లో మూడో వంతు తగ్గింది. దశలవారీ మద్య నిషేధం అనే జగన్ సర్కార్ పెట్టుకున్న ఒక లక్ష్యంలో దీన్నొక పెద్ద ముందడుగుగా పరిగణించాలి. వినియోగం ఇంత తగ్గినా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తగ్గలేదు. పైపెచ్చు గణనీయంగా పెరిగింది. మద్యాన్ని తయారు చేసే డిస్టిలరీలకు కొత్తగా ఒక్క అనుమతిని కూడా జగన్ ప్రభుత్వం ఇవ్వలేదు. అధిక లాభాలకోసం విచ్చలవిడిగా అమ్మకాలు సాగించే ప్రైవేట్ వ్యక్తులను ఈ వ్యాపారం నుంచి తప్పించారు. మొత్తం విధానం ఇంత పారదర్శకంగా ఉన్న ప్పుడు స్కామ్ ఎక్కడ జరిగే అవకాశముందన్న ప్రశ్నల జోలికి కూటమి సర్కార్ గానీ, దర్యాప్తు చేస్తున్న సిట్ బృందం కానీ వెళ్లదలచుకోలేదు. జగన్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబును అరెస్టు చేశారు కనుక, ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవలసిందే, కేసులు నడపాల్సిందే అన్నట్టుగా వారి వైఖరి కనబడుతున్నది. మద్యం అమ్మకాల్లో జగన్ ప్రభుత్వం 3 వేల కోట్ల స్కామ్‌కు పాల్పడిందని అధికారంలోకి వచ్చిన నెల రోజులకే చంద్రబాబు తేల్చిపారేశారు. జూలైలో శ్వేతపత్రం పేరుతో జరిగిన కార్యక్ర మంలో ఆయన ఈ లెక్క చెప్పారు. ఆయన నోటివెంట వచ్చిన 'అంకె'ను నిజం చేయడానికి దర్యాప్తు బృందం ఇప్పుడు కథలు అల్లుతున్నట్టు కనిపిస్తున్నది. ఈ కేసులో ప్రభుత్వ ఖజానా నుంచి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడానికి తీసుకున్న నిర్ణయం ఏమన్నా ఉన్నదా? నిబంధనలకు విరుద్ధంగా ప్రజా ధనాన్ని ఎవరికైనా దోచిపెట్టిన అంశం ఇమిడి ఉన్నదా? లంచా లకు ఆశించి ప్రైవేట్ వ్యక్తులకు వనరుల్ని కట్టబెట్టిన వైనం ఈ కథలో కనబడుతున్నదా? మరి స్కామ్ ఎక్కడ? చంద్రబాబును అరెస్టు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ ఇందుకు పూర్తిగా భిన్నమైనది. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం జర్మనీకి చెందిన సీమెన్స్ కంపెనీ ఉదారంగా సాయం చేస్తున్నదనీ, ఇందులో పది శాతం నిధుల్ని సమకూర్చితే వాళ్లు 90 శాతం విడుదల చేస్తారనీ ఓ కట్టుకథను అల్లిపెట్టారు. సీమెన్స్ కంపెనీ ఆ తదనంతర కాలంలో స్వయంగా ఖండించడం వల్ల ఇది కట్టుకథని రూఢి అయింది. పది శాతం కింద రూ.371 కోట్లను విడుదల చేయాలని ముఖ్యమంత్రి కార్యా లయం నుంచి ఆర్థిక శాఖకు ఆదేశాలు వెళ్లాయి. సదరు సీమెన్స్ నిధులను విడుదల చేయకముందే పది శాతాన్ని విడుదల చేయడం నిబంధనలకు విరుద్ధమన్న అభ్యంతరాలను తోసి పుచ్చి నిధుల విడుదలకు ముఖ్యమంత్రి కార్యాలయం ఒత్తిడి చేసింది. పైగా తాము చెబుతున్న సీమెన్స్ కంపెనీకి కాదు, మధ్యలో ఓ బ్రోకర్ కంపెనీకి ఈ నిధులు బదిలీ చేశారు. అక్కడి నుంచి అందులో 241 కోట్ల రూపాయలు పుణె, అహ్మదా బాదుల్లోని షెల్ కంపెనీల ద్వారా ప్రయాణించి దుబాయ్,సింగపూర్ కంపెనీలకు చేరుకున్నాయని, ఆ పిదప చేరాల్సిన చివరి మజిలీకి కూడా చేరుకున్నాయని సీఐడీ ఆధారాలతో నిరూపించింది. 241 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్‌కు అవస రమైన పరికరాలు కొనుగోలు చేసినట్టు పుణె షెల్ కంపెనీ నకిలీ ఇన్‌వాయిస్‌లు సృష్టించి ఈడీకి దొరికిపోవడంతో ఈ బాగోతం డొంకంతా కదిలింది. చంద్రబాబు అరెస్టు వెనుక ఇంత నిరూ పణ ఉన్నది. జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన మద్యం పాలసీలో ఒక లక్ష్యం ఉన్నది. ఒక సదుద్దేశం ఉన్నది. ఆ లక్ష్యసాధనలో అనుకున్న మేరకు విజయం సాధించారు కూడా! ఇందులో ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే అంశం లేదు. స్కామ్ జరగ డానికి కూడా అవకాశాలు లేవు. చంద్రబాబు సర్కార్ 2015లో మద్యం దుకాణాలు, బార్లపై విధించే ప్రివిలేజ్ ఫీజును తొల గిస్తూ ఒక రహస్య జీవోను విడుదల చేసింది. ఇందులో దురుద్దేశం ఉన్నది. డబ్బు సంపాదించే లక్ష్యం కనిపిస్తున్నది. మద్యం దుకాణాలు గానీ, బార్లు గానీ వాటి ఏడాది టార్గెట్‌ను మించి అమ్మకాలు సాగిస్తే ఆ అదనపు అమ్మకాలపై ప్రభుత్వాలు ప్రివిలేజ్ ఫీజు వసూలు చేసేవి. ప్రభుత్వానికి ఇదొక ఆదాయ వనరుగా ఉండేది. చీకటి జీవో ద్వారా చంద్రబాబు ఆ ఫీజును మాఫీ చేశారు. తద్వారా నాలుగేళ్లలో ఖజానాకు 5 వేల కోట్లు నష్టం జరిగిందని అంచనా! ఖజానాకు గండి పడినందువలన ప్రైవేట్ వ్యాపారులు లాభపడ్డారు. తమకు లాభాలు తెచ్చిపెట్టే నిర్ణయాన్ని తీసుకు న్నందుకు ప్రైవేట్ వ్యక్తులు లంచాలు చెల్లించే అవకాశం ఉంటుందా? ఉండదా? దాన్ని స్కామ్ అంటారా, లేదా? అట్లాగే 2014%-%2019 మధ్యకాలంలో 200 రకాల దిక్కుమాలిన బ్రాండ్లు రంగప్రవేశం చేశాయి. దీనివల్ల లాభాలు పొందింది డిస్టిలరీల వాళ్లు! ఏపీకి మద్యం సరఫరా చేస్తున్న 20 డిస్టిలరీలలో 14 చంద్రబాబు హయాంలో అనుమతి తెచ్చుకున్నవేనని సమా చారం. మిగిలిన ఆరు వేర్వేరు సమయాల్లో అనుమతి పొందాయి. జగన్ అనుమతించిన డిస్టిలరీ ఒక్కటి కూడా లేదు. ఈ విషయాలను పరిశీలించినప్పుడు ఎవరిది పారదర్శక విధా నమో, ఎవరిది కుంభకోణ విధానమో గ్రహించడం బ్రహ్మ విద్యేమీ కాదు. ప్రస్తుత లిక్కర్ కేసు నమోదు వెనుక రాజకీయ దురుద్దేశా లున్నాయని పిటిషనర్లు ప్రాథమికంగా రుజువు చేయగలిగారని

# దేశవ్యాప్త జనాభా లెక్కల సేకరణలో కులగణనను చేర్చేనా..?

భారతదేశం బ్రిటీష్ వారి ఆధీనంలో ఉన్నప్పుడు 1931లో జనాభా లెక్కలతో పాటు కులాల వారీగా లెక్కలు తీశారు. 94 సంవత్సరాల అనంతరం మొదటి సారిగా భారత ప్రభుత్వం ఈసారి జనాభా లెక్కలతో పాటు కులగణను కూడా చేపడుతామని ప్రకటించింది. ఈ కులగణన "సమాజం ఆర్థికంగా, సామాజికంగా బలంగా మారుతుందని, దేశ ప్రగతికి ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగటానికి ఉపయోగపడుతుందని " కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. జనాభా గణన ఎప్పుడు జరుగుతుందనేది ఇంకా వివరాలు రాలేదు. 2021 లో జరగాల్సిన జనాభా లెక్కల సేకరణ ఇంకా జరగలేదు. ఈ లెక్కల్లో జరగబోయేది ఏమిటి..? వెనుక బడిన సమూహాలు పెరుగుతయా? విభజన మరింత పెరుగుతుందా ? బీహర్‌లో కులగణల లోచేపట్టగా, అక్కడి అట్టడుగు వర్గాలలో గతంలో ఉన్నవారికంటే ఎక్కువ ఉన్నట్లు లెక్కలు తేలితే ప్రభుత్వం వారి రిజర్వేషన్ కోటాను పెంచవచ్చు.

పాతబట్టలను దానం చేయం.. దాచిపెట్టుకుంటాం.!

2024 జాతీయ ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలలో పెరుగుతున్న అసంతృప్తి ప్రతిపక్ష పార్టీలకు ఉత్తేజిత పరిచింది. కులాల ప్రస్తావన లేకుండా ఎన్నికల్లో పాల్గొన్న పార్టీలకు పార్లమెంట్ సభ్యుల సంఖ్య తగ్గిపోవడానికి ఇదొక కారణమైపోయింది. మైనారిటీలో పడిపోయారు. 2023లో చాలా రాష్ట్రాల్లో కుల సర్వేలు నిర్వహించారు. గతంలో కంటే అణగారిన కులాలలో చాలా ఎక్కువ మంది ఉన్నారని తేలింది. 2011 లో రాష్ట్రం లో ఒక కుబీల సర్వే జరిగింది. దాని పూర్తి ఫలితాలను బహిరంగ పరచలేదు. 2014 అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఒక రోజు సర్వే పేరిట రాష్ట్రమంతటా సెలవుదినంగా ప్రకటించి, అందర్నీ ఇళ్లలోనే ఉండాలనే నిబంధన విధించి, ప్రభుత్వ ఉద్యోగులతోనే సమగ్ర సర్వే ఒకటి నిర్వహించింది. కానీ దాని ఫలితాన్ని బహిర్గత పరచలేదు. ఆ డాటాను దేనికి వాడుకున్నారో కూడా చెప్పలేదు. 2014 అనంతరం తెలంగాణలో మరో మూడు సర్వే లు జరిగాయి. అన్నీ సమగ్ర అన్నారు. నిజానికి అన్ని అసమగ్రమే. గణాంకాలు ఒకదానితో మరొకటి సరిపోలక వివాదాస్పదమైంది.

జెండా పాతిన బలూచిస్తాన్.. ప్రాంతీయ ఉద్యమాలతో జయకేతనం

ఇంటి పన్ను, కరెంటు బిల్లు, వాటర్ బిల్లు కచ్చితంగా అన్నీ ఇళ్ళలో వసూలు చేసే ప్రభుత్వాలు కులగణను ఆ స్థాయిలో ఎందుకు చేయలేకపోతుంది ? 12 ఏళ్లలో కొత్త రేషన్ కార్డు ఇవ్వలేకపోయారు. గతంలో ఇలాంటి సర్వే లు ప్రభుత్వ ఉద్యోగులు చేసేవారు. ఇప్పుడు అంతా ఔట్ సోర్సింగే ఒక ప్రధాన కాంట్రాక్టర్ అతని క్రింద మరో సబ్ కాంట్రాక్టర్ వారి కింద ఎలాంటి యోగ్యత లేని పేరుకూడా సరిగ్గా రాయలేని ఏమ్యూనిరేటర్ల. సర్వేలో చాంతడంత కలెక్ట్ చేసే అంశాలు ఐదు పదుల అంశాలు పేరుకి కులగణన. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే. ఎమ్యూనరేటర్లు వాటిని పలకలేక, అడగలేక నాలుగు, అయిదు ప్రశ్నలతో ముగించేవారు. కొన్ని చోట్ల ఆస్తుల వివరాలు అడుగుతున్నారని జవాబు ఇవ్వలేక ఇంటి వాళ్ళు వచ్చిన వారిని తిప్పి పంపారు. ఇక ఎమ్యూనరేటర్లు ప్రతి ఇంటికి తిరగకుండా అక్కడక్కడ పని చేసుకుని వెళ్లిపోయేవారు. అందుకే ఏ సర్వే కూడా అధికారికం కాలేకపోయాయి.

స్కైలాబ్.. మానవ సంబంధాలను ఏకం చేసిన ఉపగ్రహం

కులం అంటే ఎన్నికల ప్రచార అస్త్రం కాకూడదు. ఎటువంటి పక్షపాతం లేకుండా ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బాధ్యతగా చెయ్యాల్సిన సర్వే ఇది. భారతదేశంలో కుల వ్యవస్థ హిందూ గ్రంధాలలో మూలాలను కలిగి ఉంది. చారిత్రకంగా జనాభాలో సోపానక్రమంలో క్రమబద్ధీకరించబడింది. ఇది ప్రజల వృత్తులను నిర్వచించింది. వారు ఎక్కడ నివసించాలి, జన్మించిన కుటుంబ పరంగా ఎవరిని వివాహం చేసుకోవాలి, ఉమ్మడి ప్రదేశాల్లో ఏ బావిలో నీరు తాగాలి, వందల ఏళ్లుగా కోట్లాదిమంది కి ఈ కుల వ్యవస్థ జీవితాన్ని నిర్దేశిస్తుంది. విద్య నుండి ఉద్యోగావకాశాల వరకు. గ్రామాల నుండి పట్టణాల వరకు, అక్కడి నుంచి విదేశాల వరకు. అంటరానితనం దేశమంతా విస్తరించి ఉంది.

బ్యాంక్ మెసేజ్‌లలో ఈ కోడ్స్‌కు అర్థాలేంటో తెలుసా? ట్రాయ్ నిబంధనలు వర్తిస్తాయా?

# ఘనంగా.కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వవర్ధంతి .



శ్రీ శైలం మండలం సునిపెంట గ్రామంలో సిఐటియు ఆఫీసు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య40 వ వర్ధంతి సందర్భంగా అయన చిత్ర పటనికిసిపియం పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈకార్యక్రమనికి పార్టీ శాఖ కార్యదర్శి. నాగవేంకటేశ్ అధ్యక్షుత వహించారు. ఈసందర్భంగా. సిపియం శ్రీ శైలం మండల కార్యదర్శి మునిపాటి చిన్న మారెన్న.సిఐటియు మండల అధ్యక్షుడు దర్శనం. నాగరాజు.సుందరయ్య చేసిన త్యాగాలు పోరటాలు.ఉద్యమాల. గురించి మాట్లాడితు ఈతరం యువత పార్టీ నాయకులు ఆయన ఆశయలసాదనకోసం క్రూసికోసం ఉద్యమాలు చేసి సాదించాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు. యం.బాలరాజు.బి.వేంకటస్వామి.పి.నాగేశ్వరరావు. ఆవులయ్య. శీలం. శ్రీనివాసులు. పి.గాలేయ్య.బీమలింగడు.దాసరి మురళి. రంగస్వామి. చిన్న గంగులు.వేంగయ్య.హనుమంతరెడ్డి..మౌలాలి. ఎల్లాస్వామి.నారయణ.పాల్గొన్నారు

## అలంపూర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నరసింహా ని పరామర్శించిన అలంపూర్ న్యాయ వాదుల సంఘం నాయకులు



అలంపూర్ : ఇటీవల రోడ్డుప్రమాదానికి గురై గాయపడిన అలంపూర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నరసింహ ని వారి స్వగృహంలో పరామర్శించిన సంఘ నాయకులు అలంపూర్ బార్ అధ్యక్షులు గవ్వల శ్రీనివాసులు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర మధు సానుభూతి వ్యక్తం చేశారు. ప్రమాదం అనంతరం హైదరాబాదు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందిన నరసింహ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. సంఘ సేవలో ప్రతిభాప్రదాతగా, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషిచేసే ప్రధాన కార్యదర్శిగా నరసింహ పాత్ర అపూర్వమైనదిగా అలంపూర్ బార్ అధ్యక్షులు గవ్వల శ్రీనివాసులు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్మధు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా, నరసింహ వైద్య ఖర్చుల నిమిత్తంగా రూ. 5000 ఆర్థిక సహాయాన్ని అలంపూర్ బార్ అధ్యక్షులు గవ్వల శ్రీనివాసులు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ మధు వారి కుటుంబానికి అందజేశారు. "సంక్షోభ సమయంలో మానవీయ సహాయం అవసరమవుతుంది. సంఘం తరపున మేము ఎప్పటికీ తోడుగా ఉంటాం" అని ఆయన చెప్పారు. నరసింహ త్వరితగతిన పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులను ధైర్యం చెబుతూ వారికి మానసిక భరోసా కలిగించారు. అలంపూర్ బార్ అసోసియేషన్ సభ్యులంతా నరసింహ త్వరిత స్వస్థతకై ప్రార్థిస్తున్నామని, సంఘం తరపున ఎలాంటి అవసరమైన సహాయం అందిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. సంఘానికి తన సేవల ద్వారా ఎంతో మంచి చేసిన నరసింహ తిరిగి సాధారణ జీవితానికి త్వరగా చేరుకోవాలని అందరూ ఆశిస్తున్నారు.

## ఆత్మకూరు పట్టణంలో తిరంగా యాత్ర ర్యాలీ కార్యక్రమం.

(ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా)

(శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో)



ఆత్మకురు నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణములోపహాల్గవ్. ఉగ్ర దాడికి ప్రతిగా ముస్కర పాకిస్తాన్ పై భారత్ జరిపిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా యుద్ధంలో పాల్పంచుకున్న త్రివిధ దళాలకు కృతజ్ఞతాభినందనగా ఈరోజు మన తెలుగు రాష్ట్రంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా దేశవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలోనూ తిరంగా యాత్ర కార్యక్రమం ర్యాలీ చేపట్టడం జరిగింది.నేడు ఆత్మకూరు పట్టణములోని నంద్యాల టర్నింగ్ నుంచి గౌడు సెంటర్ వరకు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తిరంగయాత్ర జాతీయ జెండా చేతపట్టి వేలాదిగా యాత్రలో పాలుపంచుకున్న మాజీ సైనికులు అధికారులు రైతులు యువజనులు కర్షక కార్మిక వర్గాలు మహిళలు ఎన్డీఏ కూటమి నాయకులు శ్రేణులు యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్ నివాళులర్పించి భారత సైనికుల సేవలు త్యాగాలను కొనియాడిన ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమానికి ఆత్మకూర్ మండలాధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి. పట్టణాధ్యక్షులు వేణుగోపాల్. పట్టణ కార్యదర్శి అబ్దుల్లాపురం భాష. శ్రీశైలం మండల ప్రధాన కార్యదర్శి యుగంధర్ రెడ్డి తదితర నియోజకవర్గ మండల నాయకులు కార్యదర్శిలు టిడిపి నాయకులు టిడిపి కార్యకర్తలు టిడిపి మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మకూరు ఎంఎం ఫంక్షన్ హాల్ లో మినిమహానాడు కార్యక్రమం. విజయవంతం.

(కార్యకర్తే తెలుగుదేశం పార్టీ అధినేత: ఎమ్మెల్యే బుడ్డా.)



ఆత్మకూరు మే 19. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో ఎంఎం ఫంక్షన్ హాల్ నందు మినీ మహానాడు కార్యక్రమం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి. ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మీ అందరీ కృషి ఫలితమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ విజయం, స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి అడుగుజాడలలో 43ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ కోసం పని చేస్తున్న కార్యకర్తల సేవలు







మరువలేనివి, ఒకవైపు పార్టీ బలోపేతం, మరో వైపు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ఎన్డీయే ప్రభుత్వం ముందుకు వెళుంది.. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మునుపెన్నడూ లేని విధంగా శ్రీశైలం నియోజకవర్గ అభివృద్ధికి కృషి... ప్రభుత్వం ఏర్పడిన 11 నెలల్లోనే నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు కోట్లాది నిధులు.. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు పార్టీ, నామినేటెడ్ పదవుల్లో చోటు.. నూతన మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు బాధ్యతాయుతంగా పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలి కడపలో మే 27, 28, 29 తేదీల్లో జరిగే మహానాడు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేద్దాం ఆత్మకూరులో నేడు జరిగిన శ్రీశైలం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి.

## విజ్జయి జగద్గురు మరియు కాశి జగద్గురు ఆశీర్వాదాలు తీసుకున్న బెంగళూరు కిషోర్



ఆలూరు : ఆలూరు తాలూకా సురక్షంగా ఉండాలని ప్రార్థనచేపిస్తున్న బెంగళూరు కిషోర్. సోమవారం మహాలింగ పూజలో తదుపరి శ్రీ నందుండేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకున్న బెంగళూరు కిషోర్. ప్రజలందరూ జీవించాలని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కోరారు.

# పెద్ద వెంకటేష్ హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

## సి ఐ రవి శంకర్ రెడ్డి



ఆలూరు : ఏప్రిల్ నెల 25 వతేదీన మధ్యాహ్నము హాలహర్వి మండలము అమృతాపురము గ్రామస్తుడు కంటినేని పెద్ద వెంకటేశులు అను వ్యక్తి పశువులు మేపడానికి అని సిద్దాపురము రోడ్డు మీదుగా, తన చేనుకు వెళ్ళే దారిలో పోతుండగా కాపు కాసి, కొడవళ్ళతో నరికి చంపడము జరిగినది. నేపథ్యము: హాలహర్వి మండలము అమృతాపురము గ్రామానికి చెందిన పెద్ద వేంకటేశు (మృతుడు) మరియు అదే గ్రామానికి చెందిన %ూా%.1 ముద్దాయి సోమన్న ఇరువురు బంధువులు. మృతుడు పెద్ద వేంకటేశు వడ్డీలకు అందరికీ డబ్బులు ఇచ్చేవాడు. ఆ క్రమములోనే సోమన్నకు కూడా వడ్డీకి డబ్బులు ఇచ్చి ప్రామిసరి నోటు రాయించుకున్నాడు.. సోమన్న కొంత డబ్బు తిరిగి కట్టినా. కూడా దానికి సంబందించిన ప్రామిసరి నోటులను తిరిగి ఇవ్వకుండా డబ్బు కట్టలేదని కోర్టు లో కేసు వేసినాడు. ఇరుకుటుంబాల మధ్య కుటుంబ విషయాలలో గొడవలు ఉన్నాయి. వీటి కారణంగా సోమన్న ఊరు వదిలి అనంతపురము జిల్లా శేట్టూరు కు పోయి అక్కడే పొలము కౌలుకు చేసుకుని జీవనము చేస్తుంటాడు. అయినా కూడా మృతుడు పెద్ద వేంకటేశు. సోమన్నను వదలకుండా డబ్బులు కట్టమని అడుగుతూ, సోమన్న పొలమును మృతుడు పెద్ద వేంకటేశు దౌర్జన్యంగా ఆక్రమించుకుని వ్యవసాయము చేస్తున్నాడని, దీనితో సోమన్న తనకు జరిగిన అన్యాయానికి ప్రతీకారము తీర్చుకోవాలి అని ఎలాగయిన పెద్ద వెంకటేశును చంపాలని, తనకు సహాయంగా ఉండమని అడిగినందున అదే గ్రామానికి చెందిన %ూా%.4 ముద్దాయి అయిన నటరాజ గౌద, ద్వారా హొలగుంద గ్రామస్తుడు చాకలి %ూా%2 ముద్దాయి అయిన నాగరాజు మరియు కర్నాటక రాష్ట్రము ఉత్తనూరు కు చెందిన %ూా%.3 ముద్దాయి అయిన భోగప్పలను 02 లక్షలకు ఒప్పందము కుదిరించుకుని, సోమన్న తన బావమరిది %ూా%.5 ముద్దాయి అయిన దనుంజయ, అమృతాపురమునకు చెందిన %ూా%.6 ముద్దాయి అయిన హరిజన ఈరన్న ల సహాయంతో పెద్ద వెంకటేశును నరికి చంపడం జరిగింది. ముద్ధయిల వివరాలు: %ూా%.2 చాకలి నాగరాజు. %ూా%.3 బోగప్ప %ూా%.4 నటరాజ గౌద, %ూా%.5 ధనుంజయ %ూా%.6 హరిజన ఈరన్న అరెసు సమాచారము: పైన తెలిపిన %ూా.2ా శ ూా%.6 ముద్దాయిలను ఈరోజు అనగా 19.05.2025 న ఉదయము 09.30 గంటలకు విరూపాపురము గ్రామము ఊరి బయట బొలగోట శ్రీ బసవేశ్వర స్వామి గుడి వద్ద అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు. ఈ వాకార్యక్రమంలో సిఐ రవిశంకర్ రెడ్డి,



# ఆత్మకూరు ఎంఎం ఫంక్షన్ హాల్ లో మినీమహానాడు కార్యక్రమం. విజయవంతం.

(కార్యకర్తే తెలుగుదేశం పార్టీ అధినేత: ఎమ్మెల్యే బుడ్డా.)










ఆత్మకూరు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో ఎంఎం ఫంక్షన్ హాల్ నందు మినీ మహానాడు కార్యక్రమం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి. ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మీ అందరీ కృషి ఫలితమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ విజయం, స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి అడుగుజాడలలో 43ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ కోసం పని చేస్తున్న కార్యకర్తల సేవలు మరువలేనివి, ఒకవైపు పార్టీ బలోపేతం, మరో వైపు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ఎన్డీయే ప్రభుత్వం ముందుకు వెళ్తుంది.. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మునుపెన్నడూ లేని విధంగా శ్రీశైలం నియోజకవర్గ అభివృద్ధికి కృషి... ప్రభుత్వం ఏర్పడిన 11 నెలల్లోనే నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు కోట్లాది నిధులు.. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు పార్టీ, నామినేటెడ్ పదవుల్లో చోటు.. నూతన మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు బాధ్యతాయుతంగా పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలి కడపలో మే 27, 28, 29 తేదీల్లో జరిగే మహానాడు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేద్దాం ఆత్మకూరులో నేడు జరిగిన శ్రీశైలం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి. ఈ కార్యక్రమమునకు శివ ప్రసాద్ రెడ్డి. ఆత్మకూరుటిడిపి పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్. పట్టణ కార్యదర్శి అబ్దుల్లాపురం భాష. కేసు కెనాల్ చైర్మన్ బన్నూరురామలింగారెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తిమ్మయ్య. కొత్తగా ఎన్నికైనటిడిపిమండల అధ్యక్షులు. 1.శ్రీశైలం :- టిడిపిమండల అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి. ప్రధాన కార్యదర్శి సురేష్. 2 ఆత్మకూరు:- టిడిపి మండల అధ్యక్షులు రొద్ద రవీంద్రబాబు. ప్రధాన కార్యదర్శి నబిస్రా. 3. వెలుగోడు:- టిడిపిమండలాధ్యక్షులు కలాం. ప్రధాన కార్యదర్శి రమణ. 4. బండి ఆత్మకూరు :- టిడిపిమండలాధ్యక్షులు కృష్ణారెడ్డి. ప్రధాన కార్యదర్శి చలమయ్య. 5. మహానంది :-టిడిపి మండలాధ్యక్షులు శివప్రసాదరావు. ప్రధాన కార్యదర్శి రాజు నాయక్. వీరి ఇరువురిని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమమునకు కేసి కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి. శివ ప్రసాద్ రెడ్డి. ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్. ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష.

## చిన్న పాండూరు పీహెచ్సీ వైద్యాధికారిగా డాక్టర్ ప్రశాంత్



వరదయ్య పాలెం మే 19, తిరుపతి జిల్లా వరదయ్య పాలెం మండలం చిన్న పాండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా డాక్టర్ ప్రశాంత్ బాధ్యతలు స్వీకరించారు.బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. అయన కదిరి నుండి చిన్న పాండూరు బదిలీయ్యారు ఇందులో భాగంగానే చిన్న పాండూరు పిహెచ్సి వైద్యాధికారిగా డాక్టర్ ప్రశాంత్ నియమితులయ్యారు.ఈ క్రమంలో ఆయన బాధ్యతలు స్వీకరించడం జరిగింది.దీంతోపాటు ఇంచార్జ్ వైద్యురాలుగా పనిచేస్తున్న డాక్టర్ ద్వైత వరదయ్య పాలెం వెళ్లారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు ఆరోగ్య లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తామన్నారు.

## ఆదోని మున్సిపల్ చైర్ పర్సన్గా సి. హెచ్. లోకేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నిక.:-

ప్రెసిడింగ్ ఆఫీసర్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ .:-



ఆదోని, : ఆదోని మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక నేపథ్యంలో, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం ఆదోని మున్సిపల్ కౌన్సిల్ హాల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పాల్గొన్న కౌన్సిల్ సభ్యుల సమక్షంలో 42వ వార్డు కౌన్సిలర్ సి. హెచ్. లోకేశ్వరి చైర్ పర్సన్ పదవికి ఒక్కరే





నామినేషన్ దాఖలు చేశారు. 36 వార్డు కౌన్సిలర్ సందీప్ రెడ్డి ప్రతిపాదించగా మరియు 40 వార్డు కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ గారు బలపరచువారిగా వ్యవహరించగా, సి. హెచ్. లోకేశ్వరి ఏకగ్రీవంగా ఆదోని మున్సిపల్ చైర్ పర్సన్గా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల నందు 36 మంది వార్డు కౌన్సిలర్లు మరియు ఎమ్మెల్సీ డాక్టర్. మధుసూదన్ పాల్గొనడం జరిగినది అనంతరం, ప్రెసిడింగ్ ఆఫీసర్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు సి. హెచ్. లోకేశ్వరి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య గారు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ గారు చైర్పర్సన్ గారిచే ప్రమాణ స్వీకారం చేయించడం అయినది

## పౌర సరఫరాల గొడం పాయింట్ ను తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్:-



ఆదోని/ : ఆదోని పౌర సరఫరాల గొదం పాయింటను సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య, మరియు ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్... గొదంలో ఉన్న రేషన్ నిల్వ, మరియు రికార్డ్స్, భద్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం కార్డ్ లబ్ధిదారులకు పంపిణీ చేసే పక్రియలో ఏటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని రెవెన్యూ అధికారులకు జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివ రాముడు, ఉప తహశీల్దారు రవీంద్ర రెడ్డి, పౌరసరఫరాల ఉప తాసిల్దార్ వలి భాష, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రాల ద్వారా నాణ్యమైన జొన్నలు (బియర్డ్ జొన్న) కనీస మద్దతు ధరపై కొనుగోలు.:-

జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య .:-



ఆదోని/ : రైతు సేవ కేంద్రాల ద్వారా నాణ్యమైన జొన్నలు (బియర్డ్ జొన్న) కనీస మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య పేర్కొన్నారు. సోమవారం ఆదోని మండలం బసాపురం గ్రామంలో రైతు సేవ కేంద్రంలో జొన్న రైతులతో జిల్లా జాయింట్ కలెక్టర్ జొన్న కొనుగోలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ...ఆదోని మండలంలో బసపురం, పెద్ద హరివాణం, చిన్న గోనెహాలు, సంతేకుడ్లురు, 68 జొన్న రైతులను గుర్తించి, సుమారు 2వేల క్వింటల్కి అనుమతి మంజూరు చేశామని జొన్న ప్రభుత్వం నాణ్యత పరిణామాలు పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాలు సంస్థ ఆధ్వర్యంలో రైతుల నుండి 2024-25 సీజన్లో నాణ్యమైన జొన్నలు (బియర్డ్ టైప్) కనీస మద్దతు ధర రూ. 3371/క్వింటల్కి కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, తహశీల్దార్ శివ రాముడు, వ్యవసాయ శాఖ అధికారి బాల వర్ధి రాజు,ఆదోని మండలం వ్యవసాయ శాఖ అధికారి అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా చంద్రశేఖర్ నాయుడు .శ్రీపతిబాబు సత్యవేడులో మీ రుబాబేంది

స్థానికేతర అనధికార హెూదాలతో మీ పెత్తందారి వ్యవస్థ ఇక్కడ చెల్లదు



వరదయ్య పాలెం : తక్కువ వ్యవధిలో నియోజకవర్గ ఆదరాభిమానాలను పొందిన ఘనచరిత్ర నూక తోటి రాజేష్ ది అంతటి చరిత్ర కలిగిన నాయకుడి పై చులకన భావంతో మాట్లాడడం చంద్రశేఖర్ నాయుడు కులా హంకారానికి పరాకాష్ట నేడు రాష్ట్రంలో దళితులను కించపరుస్తూ వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వం పందాను సత్యవేడులో..అమలు చేయాలనుకుంటున్నారా? సత్యవేడు అభివృద్ధి పై మేము చర్చకు సిద్ధం సత్యవేడు నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్ళినా వైయస్సార్సీపి ..జగన్మోహన్ రెడ్డి మార్క్ అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనిపిస్తాయి ఎంతో వెనుకబడిన సత్యవేడు ప్రాంతంలో పారిశ్రామిక శ్రీ సిటీ వృక్షాన్ని నాటింది మహానేత వైయస్సార్ మీ ఇద్దరి లక్ష్యం.. సత్యవేడు ఖనిజ సంపదను దోచుకు తినడమే ఆ లక్ష్యంగా అధికారాన్ని అడ్డం పెట్టుకొని పబ్బం గడుపుతున్నారు ముందుగా ..కూటమి ప్రభుత్వంలో మీ అధికారిక పదవులు గురించి బహిరంగపరచండి ఆ పైనే మీ పెత్తనం చలాయించాలి తప్ప.. అనవసరంగా నోరు పారేసుకుంటే నియోజకవర్గ ప్రజల నుండి గుణపాఠం తప్పదు . పాత్రికేయుల సమావేశంలో నిప్పులు చెరిగిన వైయస్సార్సీపి ఉమ్మడి చిత్తూరుజిల్లా అధికార ప్రతినిధి చిన్న, నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ బందిల సురేష్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ సుబ్రమణ్యం రెడ్డి . అయ్యా స్థానికేతర.. అనధికార పదవులతో దళిత నియోజకవర్గం లో పెత్తం దారులుగా చలామణి అవుతున్న చంద్రశేఖర్ నాయుడు, శ్రీపతి బాబు.. మీరిద్దరూ ముందుగా కూటమి ప్రభుత్వంలో మీ అధికారిక పదవులను ప్రజలకు బహిరంగపరచి.. ఆపై పెత్తనం చలాయించాలంటూ ఉమ్మడి వైయస్సార్సీపి చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి చిన్నా డిమాండ్ చేశారు. సత్యవేడు నియోజకవర్గం లో ఇటీవల అధికార టిడిపిలో నెలకొన్న రాజకీయ అనిశ్చత... దాని కారణంగా కుంటుపడుతున్న అభివృద్ధి, దోపిడీకి గురవుతున్న ఖనిజ సంపద గురించి వైఎస్ఆర్సిపి సత్యవేడు నియోజకవర్గం సమన్వయకర్త నూక తోటి రాజేష్ సాక్షి పత్రికలో ఇంటర్వ్యూ ఇచ్చారు. దీనిపై అనధికారిక పెత్తందారులు గా చలామణి అవుతున్న చంద్రశేఖర్ నాయుడు శ్రీపతి బాబులు ఏకంగా నూక తోటిరాజేష్ ను కించపరుస్తూ మాట్లాడడం, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం సత్యవేడులో అభివృద్ధి జరగలేదంటూ అపవాదాలతో వారి పేరిట..సామాజిక మాధ్యమాలలో ,కొన్ని పత్రికల్లోనూ వారు ప్రచారం చేయడం జరిగింది. దీనిపై స్పందించిన వైఎస్ఆర్సిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి చిన్నా,నియోజకవర్గ బూత్ కమిటీ బందిల సురేష్ ,మాజీ ఏఎంసీ చైర్మన్ పాల సుబ్రహ్మణ్యం రెడ్డి, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ కన్వీనర్ గిరిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వరదయ్యపాలెం మండల కేంద్రంలో మరికొందరు పార్టీ శ్రేణులు కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు

## సిడబ్ల్యూఈ అమిత్ గుప్తాకు స్వాగతం పలికిన దేవ సహాయం.........



రేణిగుంట : సిడబ్ల్యూఈ అమిత్ గుప్తాకు సీఆర్ఎస్ సీడబ్ల్యూఎం దేవ సహాయం పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. సిఆర్ఎస్ వద్దకు విచ్చేసిన అమిత్ గుప్తా సి ఆర్ ఎస్ లోని అన్ని వర్క్ షాపులను సందర్శించారు. సీఆర్ఎస్ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు చీఫ్ వర్క్ షాప్ ఇంజనీర్ కి వినతి పత్రంలోని సమస్యలను సి ఆర్ఎస్ బ్రాంచ్ సెక్రటరీ బాబు విన్నవిస్తూ సి ఆర్ ఎస్ లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఇన్సెంటివ్ను 50% నుంచి 70% ఇవ్వాలని కోరారు. ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని రైలు కళ్యాణ్ పాడైపోయిన దానిని కొత్తది నిర్మించాలని అన్నారు. రైల్వే ఇనిస్ట్యూట్ కొత్తది నిర్మించాలని సి ఆర్ ఎస్ లోకి వచ్చు రోడ్లన్నీ మరమత్తు చేయాలని విన్నవించారు. సిడబ్ల్యూఈ సానుకూలంగా స్పందించి మీ సమస్యలను త్వరితగరితిగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఎస్ బ్రాంచ్ చైర్మన్ సదాశివరెడ్డి, కార్యదర్శి బాబు, ట్రెజరర్ ముని కుమార్, ఆఫీస్ బేరర్స్ ముని రాదయ్య, హెన్రీ పాల్, చంద్రనాయక్, గాండీవం దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## బిలీవ్ ఎఫెక్టివ్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్యవేడు పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్ర ఆవరణంలో చలివేంద్రం ఏర్పాటు

### ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్ పంపిణీ



సత్యవేడుమే : బిలీవ్ ఎఫెక్టివ్ సర్వీస్ ట్రస్ట్ సంవత్సరం కాలంగా నిరుపేదలకు వృద్ధులకు, మహిళలకు,పేద విద్యార్థులకు ఎన్నో సేవలు అందిస్తూ ఒక్క సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా సత్యవేడు పట్టణం నందు శనివారం ట్రస్ట్ అధ్యక్షుడు శరవనన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర చలివేంద్రం ప్రారంభించి అనంతరం సత్యవేడు పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్ర ఆవరణంలో చలివేంద్రం ఏర్పాటు చేసి కమిటీ మెంబర్స్ హేమభూషణం, ధన, డాక్టర్ చంద్రన్ చేతులమీదుగా చలివేంద్ర ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్ పంపిణీలి నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ట్రెజరర్ కృష్ణవేణి, ట్రస్ట్ మెంబర్ శశి,రంజిత్, కృష్ణ, మనీ, హాస్పిటల్ స్టాఫ్ నర్సులు, తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి యువతకు ఆదర్శం............ హరినాథ్



రేణిగుంట, : కమ్యూనిస్టు పార్టీ నాయకుడు స్వాతంత్ర సమరయోధుడు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం యువతకు ఆదర్శమనీ సిపిఎం రేణిగుంట ప్రాంతీయ కమిటీ హరినాథ్ స్పష్టం చేశారు. పుట్టలపల్లి సుందరయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన కొండ్రెడ్డి హరినాథ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వీరుడు కమ్యూనిస్టు గాంధీగా పుచ్చలపల్లి సుందరయ్య పేరు పొందాడని తెలిపారు. పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతి కార్యక్రమాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య జీవితం పేదల కోసం సమాజ సమానత్వ కోసం అంకితం అన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ స్థానాల్లో గెలిచి పార్లమెంట్ కు సైకిల్ తొక్కుకుంటూ వెళ్లి ప్రజల తరపున ప్రతినిధిగా ప్రజా సమస్యలను వినిపించేవాడన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య జీవిత త్యాగం నేటి యువతకు స్ఫూర్తిని నింపుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు వెంకటరమణ, చల్లా వెంకటయ్య, ఈశ్వరమ్మ, కుప్పస్వామి, దిలీప్ భాషా, శివానందం, సత్య శ్రీ, సెల్వరాజు, నారాయణ, సుబ్రహ్మణ్యం, భారతి, పద్మ, సులోచన, అమ్ములు, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగులు నుండి మా పొలాలను రక్షించండి



రేణిగుంట, :మామండూరు లో ఏనుగులు మా పొలాలను కౌన్సిల్ చేస్తున్నాయి రక్షించండి అంటూ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు గ్రామస్తులు కోరారు. సోమవారం గ్రీవెన్స్ సెల్ సందర్భంగా గ్రామస్తులు జిల్లా కలెక్టర్లు వినతిపత్రం అందజేశారు. శేషాచల అడవుల నుండి ఏనుగులు పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్నాయని తెలిపారు. అడివి చుట్టు కందకాలు తవ్వాలని కోరారు. కరెంటు సరఫరా సరిగ్గా లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కలెక్టర్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. కలెక్టర్కు ప్రజల కృతజ్ఞతలు తెలిపారు.

## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్ర పటానికి నివాళుల....



రేణిగుంట, మండలం, : కరకంబాడి,పంచాయితీ, తారకరామానగర్, సుందరయ్య కాలనీ లో శ్యాఖ కార్యదర్శి సత్యశ్రీ గారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోకమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి 40 వర్ధంతి సందర్భంగా సిపిఎం నాయకులు రాజశేఖర్, జిల్లా కార్యదర్శి సెల్వరాజు, నివాళి తెలిపారు. దేశం లో అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసి ముఖ్య నేతాగా ఎర్ర సూర్యుడు గా నిలిచారాని సత్యశ్రీ అన్నారు. సుందరయ్య గారి ని ఆదర్శం గా తీసుకోని దేశానికి కమ్యూనిజం మే మార్గం అని కరకంబాడి శ్యాఖ ఆధ్వర్యంలో దీపా, కుమారి, రాధిక, హేమంత్ పార్టీ సభ్యత్వం తీసుకున్నారు.

## జేమ్స్ పై దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి..

# కన్జాక్షి కుమార్, చంద్ర వేలు

### కూటమి ప్రభుత్వం లో దాడులు అరికట్టాలి............

### యువత అంబేద్కర్ ఆశయ సాధనలో నడవాలి..........



రేణిగుంట, : శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాల దళిత విద్యార్థి జేమ్స్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తిరుపతి పార్లమెంటరీ కన్వీనర్ కన్జాక్షి కుమార్, మండల కన్వీనర్ చంద్ర వేలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థి జేమ్స్ మీద దాడి సభ్య సమాజం తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేల విపరీతమైనటువంటి అధికారులపైన అజమాయిషి వలన బడుగు బలహీన వర్గాలు చట్టపరమైనటువంటి న్యాయాన్ని పొందలేకపోయిన విషయాన్ని మనమందరము అనేక సందర్భాల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మీద పెద్ద యుద్ధమే చేయాల్సి వచ్చింది. గత ఎన్నికల్లో అప్పటి ప్రతిపక్ష నాయకులు ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు రాజ్యాంగపరమైనటువంటి అరాచకాలను అరికడతామని, పోలీసులు జవాబు దారిగా ఉండే విధంగా చూస్తానని తెలిపారు అన్నారు. హామీ ఇవ్వడం వల్ల 162 సీట్లతో అధికారం చేపట్టారనిన్ను. అయితే ప్రభుత్వాలు మారినై తప్ప పోలీసుల తీరు యధా విధంగా ఉంది. అందుకు పరాకాష్ట, జేమ్స్ విద్యార్థి కేసును, ఎస్సీ ఎస్టీ కేసు కాకుండా మొదట నమోదు చేయడం. తరువాత ప్రచార మాధ్యమాల ద్వారా ఒత్తిడి గుర్రై, ఎస్సీ ఎస్టీ కేసును ఆల్టర్ చేయడం విధితమే.మేము ప్రభుత్వ అధికారులకు తెలియజేసుకుంటున్నాం, ఎమ్మెల్యేలు, అదికార పక్ష నాయకుల మాటలకు ప్రలోభాలకు ఎటువంటి పరిస్థితులలో లోను కాకుండా. రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వర్తించాలని, అలా కాని పక్షంలో చట్టానికి ఎవరు అతీతులు కారని తెలుసుకోవాలని సూచిస్తా ఉన్నాం. ఈరోజు మా దళిత గిరిజన బలహీన వర్గాల సమాజం తమని తాము ప్రశ్న వేసుకోవాలి. అధికారంలో ప్రత్యక్ష భాగస్వామ్యం లేనందున, ఈ వర్గాలు నిరంతరము న్యాయం కోసం యాచన చేయాల్సిన అవసరం ఉంది, ఈరోజు జేమ్స్ లాంటి విద్యార్థి పైన అనేకం దాడులు ఆదిత్య కులాల ద్వారా జరుగుతా ఉన్న, న్యాయం జరిగే పరిస్థితి శూన్యం. కారణం, ఈ ప్రజలు నిరంతరము ఓటర్ల గానే ఉన్నారు తప్ప, అధికారానికి చేరువ రాలేకపోవడం. దీనిని దళిత గిరిజన నాయకులు గుర్తించి, నిజమైన కాన్సిరాం పని విధానంతో ఓటును చైతన్యం చేసి అధికార వైపు అడుగులు వేయాలి అలా వేసినప్పుడే జేమ్స్ లాంటి వారి పైన దాడులు జరగవన్నారు. ఒకవేళ జరిగిన న్యాయం తక్షణమే అందుతుందని గ్రహించాలి. ఈ విషయాన్ని తెలుసుకోవాలి. ఈ దళిత గిరిజన నాయకులు ప్రచార ఆర్భాటాల కన్నా ఏ విధంగా ఈ వర్గాల రక్షణను కల్పించాలి. రాజ్యాంగ ప్రకారము, విషయం మీద మొదట అవగాహన తెచ్చుకోవాల్సిన అవసరం ఉన్నది. ఈ దిశగా అందరూ ఆలోచన చేయాలని, అది మాత్రమే బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క ఆశయ సాధనకు తొలి మెట్టు అవుతుందని గ్రహించాలి. అలా కాకుంటే అది కేవలం ప్రచార ఆర్భాటాలుగానే మిగిలిపోతాయి తప్ప ఈ సమాజానికి శూన్యం మిగులుతుంది. ఇది చరిత్రలో మనం చవిచూసిన నిజం.

# మనం మనలా ఉండటమే విజయం



2025, మే 10వ తేదీన'పాకిస్థాన్! యుద్ధం చేయలేదుబీ చేయకుండా ఉండలేదుబీ చేస్తే ఉండేలా లేదు!' ధాము నర్మాల అనే జర్నలిస్ట్ మిత్రుడు రాసిన పై లైన్ ప్రస్తుత యధార్థ స్థితిని చెప్తున్నది. అయితే, పాక్-భారత్ల బలాబలాలుబీ అంతర్జాతీయ అంశాలుబీ దౌత్య పరిభాషబీ మతానికీ, ఉగ్రవాదానికీ సారూప్య వైరుధ్యాలు ఇవేవీ పట్టకుండా ఊగిపోతున్న రెండు శిబిరాలు మన దేశమంతా గోచరిస్తున్నయి. సామాజిక మాధ్యమాల్లో వీటి ప్రతినిధిత్వం స్పష్టంగా కనిపిస్తున్నది. 'భారతదేశం ఇంటాబయటా విధ్వంసానికి పాల్పడుతున్నది. యుద్ధం ఎవరికీ మంచిది కాదు% ౌ%' లాంటి సువచనాలు అలవోకగా దొరలిస్తున్నది ఒక శిబిరం. 'ఇదే అదను, పాక్ను నేలమట్టం చేయాలి' అంటూ ఊగిపోతున్నది మరొక శిబిరం. బీ.ఆర్. చోప్రా 'మహాభారత్' సీరియల్ కాలం లాగా మనం నిర్మోహంగా చూడగలిగితే చాలా విషయాలు స్పష్టమవుతయి. పాకిస్థాన్ కంటే మెరుగైన సమాజపు పౌరులుగా భారతీయులకు ఈ దృష్టి అవసరం. ఈ వ్యాసం ఆ ప్రయత్నంలో భాగమే. పహల్గాం ఊచకోత ఉగ్రవాదానికి, మతానికి హద్దు చెరిపివేసింది. మతం అడిగి, ఖురాన్ కల్మా చదవగలరో, లేదో అడిగి మరీ చంపడం ముమ్మాటికీ దారుణ హత్యలే. పాకిస్థాన్ మసీదుల్లో సైతం బాంబులు పేల్చి, సాటి ముస్లింలను బలిగొన్న సంఘటనల సందర్భంలో 'ఉగ్రవాదానికి మతం లేదు' అనగలిగే మా బోంట్లను పహల్గాం అశక్తులను చేసింది. గతంలో కూడా హిందూ-ముస్లిం మత ఘర్షణలు, కర్ఫ్యూలను మనం చూసినం. కట్టూబొట్టు చూసి పరస్పరం చంపుకొన్న విషాదం మనకు ఎరుకే. అయితే ఈ ధోరణి క్రాస్-బోర్డర్ టెర్రరిజానికి వ్యాపించడం కొత్త పరిణామం. భారత ప్రభుత్వం, సైన్యం ఈ అంశాన్ని చాలా లోతుగా చూడటం వల్లనే సంయమనంతో కూడిన ప్రతిచర్యకు దిగింది. పాక్ పౌరులే కాదు, పాక్ మిలటరీ స్థావరాలు సైతం తమ లక్ష్యం కాదంటూ ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడి జరిపింది. నెహ్రూ కాలం నాటి దౌత్య పరిణతి ఇప్పుడూ కొనసాగుతుండటం ముదావహం. అటు ఐక్యరాజ్య సమితిలో పాక్ ఒంటరి అయ్యింది, తన మిత్ర దేశం చైనా కూడా మౌనం వహించవలసి రావడం ఎవరు దోషో తేటతెల్లం చేసింది. కాబట్టే సౌదీ, దుబాయ్, అఫ్ఘాన్ లాంటి ముస్లిం దేశాలు పాక్ను తప్పుబట్టినయి. ఉగ్రదాడులను ప్రోత్సహించడం పాక్ మానుకోవడం ఒక్కటే సమస్యకు పరిష్కారం. పేదరికం, నిరక్షరాస్యతలో తమ పౌరులను నిరంతరం ఉంచుతూ, వారి దుస్థితికి కారణం దాయాది భారత్ అని రెచ్చగొడుతూ పబ్బం గడుపుకొంటరు పాక్ పాలకులు, ముఖ్యంగా సైనికాధికారులు, నియంతలు! వారు మాత్రం లండన్లో విలాస జీవితం గడుపుతూ ఉంటరు. తమ పిల్లలకు పంజాబీ, ఉర్దూ భాషలు రానంత 'బ్రిటిషర్లు'గా వారిని పెంచుతరు. సమాచార. సాంకేతిక విస్ఫోటనం తర్వాత, సామాజిక మాధ్యమాలు అందరికీ వేదికలైన సందర్భంలో మామూలు పాక్ పౌరులు కూడా ఆలోచనలో పడుతున్నరు. ఇండో-పాక్ హెరిటేజ్ క్లబ్ లాంటి ఫోరంలలో చాలా ఉపయోగకరమైన, లోతైన మేధోమథనం జరుగుతున్నది. ఇది మంచి పరిణామం. దశాబ్దంన్నర క్రితం ట్యునీషియాలో నియంతను 28 రోజుల్లో దించేసింది సామాజిక మాధ్యమ ప్రేరేపిత 'జాస్మిన్ విప్లవం'. బంగ్లాదేశ్, శ్రీలంకలో సైతం ప్రజాగ్రహానికి రాజసౌధాలు బూడిదైనయి. పాక్లో ఇలాంటి ప్రజా తిరుగుబాటు రావాల్సిందే. కొందరు భారత రాజకీయవాదులు కోరుకుంటున్నట్టు అది మన వల్ల సాధ్యం కాదు. కోడిగుడ్డు లోపలి నుంచి ఒత్తిడి వస్తే ప్రాణం పోసుకుంటుంది, బయటి ఒత్తిడికి చితికిపోతుంది. సమాచార. సాంకేతిక విస్ఫోటనం తర్వాత, సామాజిక మాధ్యమాలు అందరికీ వేదికలైన సందర్భంలో మామూలు పాక్ పౌరులు కూడా ఆలోచనలో పడుతున్నరు. ఇండో-పాక్ హెరిటేజ్ క్లబ్ లాంటి ఫోరంలలో చాలా ఉపయోగకరమైన, లోతైన మేధోమథనం జరుగుతున్నది. ఇది మంచి పరిణామం. 'గజ్వా-ఏ-హింద్' (భారతదేశ ఇస్లామీకరణ) అజెండాను తమ మదర్సాలలో పెంచి పోషిస్తున్నది పాక్. ఆ విషవాయువులను ఒక్క సామాన్య ప్రజలే కాదు అక్కడి మేధావులు, చదువుకున్నవాళ్లు కూడా నిరంతరం పీల్చుతూనే ఉంటరు. పహల్గాం, యూరి, చార్ధామ్ సహా కశ్మీర్ ఇతర ప్రాంతాల్లో దాడుల వెనుక ఉన్న మనస్తత్వం ఇదే. 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించి కేంద్ర రక్షణ శాఖ వెల్లడించిన విషయాలను మనం ఎలాంటి ప్రశ్నలు లేకుండా స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. భావోద్వేగాలకు లోనై సైన్యానికి ముప్పు కలిగే స్థాయిలో బాహాటంగా, బాధ్యతారహితంగా సోషల్ మీడియాలో రాయవద్దని కూడా రక్షణ శాఖ ఆదేశాలు ఇచ్చింది. పూనకాలతో ఊగిపోయే మన వాట్సాప్ యూనివర్సిటీ బ్యాచ్లు ఇది గమనించాలి. సశక్తమైన భారత్ ఈసారి త్రివిధ దళాలను మోహరించి ఉగ్రవాదాన్ని అష్టదిగ్బంధనం చేసింది. అత్యంత క్రూరుడైన మసూద్ అజహర్ కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయింది. కశ్మీర్ లోయలో ఎంతోమంది అమాయక ప్రజల ప్రాణాలు తీసిన కరుడుగట్టిన ఉగ్రవాది అజహర్. యునైటెడ్ నేషన్ 'కౌంటర్ రిటాలియేషన్'ను హక్కుగా అన్ని దేశాలకు వర్తింపజేసింది. ఈ హక్కును మనం ఉగ్రవాద శిబిరాలను పేల్చివేయడానికి వాడుతున్నం. ఒకటీ అరా మినహాయిస్తే ప్రపంచ దేశాలన్నీ సంఘీభావంగా ఉన్నయంటేనే మనం ఎంత బాధ్యతగా ఉన్నమన్నది తెలుస్తున్నది. కాబట్టే, చైనా కూడా మిన్నకుండిపోయింది. కేంద్రప్రభుత్వం చెప్పినట్టు మన శత్రువు టెర్రరిజం మాత్రమే. తీవ్రవాదులు చదువు, విద్య, ఉపాధి, జీవితం పట్ల ఆశయాలు, ఏ లక్ష్యాలు లేని క్రూరమృగాలు. అందరి జీవితం మరణంతో ముగిస్తే జిహాదీల జీవితం మరణం తర్వాత స్వర్గంలో మొదలవుతుందనే భావజాలంలో కూరుకుపోయిన ఉగ్ర మనస్తత్వాలు చేస్తున్న విధ్వంస చర్యల మీద, వాళ్ల ధ్వంసరచన మీద మనం సమర్థంగా విజయం సాధిస్తున్నం. తీవ్రవాద సంస్థలు స్త్రీలు, పిల్లలను షీల్డ్లుగా వాడుకుంటూ, జనావాసాల్లో ఉంటూ, మన దేశం మీద విధ్వంసకర దాడులకు పాల్పడుతున్నరు. అయినా మనం సంయమనం కోల్పోలేదు. సామాన్య ప్రజలు, ప్రార్థనా మందిరాల జోలికి పోకుండా టెర్రరిస్టు క్యాంపుల మీదనే దాడులు జరిపినం. ఈ యుద్ధ నేపథ్యంలో అంతర్జాతీయ విషయాలూ చర్చించుకోవాలి. అగ్రరాజ్యమనే పేరు శాశ్వత పరచుకునే లక్ష్యంతో అమెరికా నిరంతరం యుద్ధాలు ఎగదోస్తూనే ఉంటుంది. వాళ్లు ఎవరికీ మిత్రులు కాదు. రష్యాను అడ్డుకోవడానికి పాకిస్థాన్ను ఆర్మీ బేస్గా చేసుకొని, వాళ్ల అవసరాల కోసం పాకిస్థాన్కు అణు సాంకేతికత, ఎఫ్-16 యుద్ధ విమానాలు ఇచ్చింది. ఈ విమానాల్లో సగం పనిచేయవు. వాటి సాంకేతిక లోపాల మెయింటెనెన్స్ కోసం అప్పుడప్పుడు అమెరికా డబ్బులు ఇస్తుంది. ఈ మధ్య కూడా 400 మిలియన్ డాలర్లు ఇచ్చింది. ఇంత డ బ్బు ఇవ్వడానికి ప్రధాన కారణం పాకిస్థాన్ను పావుగా వాడుకొని ఇరాన్ మీద దాడులు చేయడానికి. ఇది మొన్నటి హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం వెనుక ఉన్న చీకటి కోణం. పాకిస్థాన్కు సొంత తెగలను తెగనరకడం కొత్తేమీ కాదు. గతంలో జుల్ఫికర్ అలీ భుట్టోను ఉరితీసిన జనరల్ హక్ తన ఆర్మీని సిరియా, పాలస్థీనా ప్రజలను ఊచకోత కోయడం కోసం, అగ్రరాజ్యం తరఫున పంపించాడు. ఇంతటి రక్తచరిత్ర కలిగిన ఆర్మీ, ఇంతటి నమ్మకద్రోహం చేసే సైనిక అధికారులు ఈ భూమండలం మీద ఎక్కడా లేరు. ఇదంతా ఎందుకు చెప్పవలసి వస్తున్నదంటే పాకిస్థాన్ మిలటరీ అధికారులకు స్వపర తేడాలేమీ లేవు. వారు తమ సొంత ప్రజలను కూడా శత్రువులుగా చూస్తారు. దేశ విభజన పంపకాల్లో 76 శాతం సారవంతమైన భూములు తీసుకున్న పాకిస్థాన్.. ఈ రోజు పాపిస్థాన్గా మారిపోయింది. మిగిలిన 24 శాతం భూమి తీసుకున్న భారత్ నేడు అన్ని రంగాల్లో మేటి శక్తిగా ఎదిగింది. వాళ్లు పంచనదుల్లో రక్తం ప్రవహింపజేస్తమని బెదిరిస్తరు. ఆ భూమిలో బంగారం పండించడానికి మనం హలం పడుతం. శాస్త్రీయ విద్యకు దూరమవుతున్న ఆటవిక మూకలు ఒక భారతదేశానికే కాదు, ప్రపంచానికీ ప్రమాదకరమే. విద్యే మన శక్తి, విద్యే మన ఆయుధం. ఏ వనరులు సంపూర్ణంగా లేని మన దేశం ఈ రోజు పరిపూర్ణంగా అవతరించడానికి కారణం విద్య మాత్రమే వ్యక్తులే కాదు, దేశాలూ గుర్తింపు రాహిత్యంతో బాధపడుతూ ఉంటయి. సోషల్ మీడియాలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు డొల్ల వాదనలతో నగుబాటు అవుతున్న చందాన కొన్ని దేశాలు కూడా తమ పూర్వపు అస్తిత్వాన్ని కోల్పోయి, కొత్త సాంస్కృతిక ఒరవడిలో తమ ఐడెంటిటీ క్రైసిస్ను బయటపెట్టుకుంటూ ఉంటయి. ఇందుకు పాకిస్థాన్ కన్నా గొప్ప ఉదాహరణ ఇంకొకటి లేదు. భారతదేశం నుంచి మతపరమైన వాదనతో విడిపోయిన పాకిస్థాన్ తన గుర్తింపును మొదట్లో అరబ్ దేశాలతో పోల్చుకుంది. వాళ్లు తన్ని తరిమేశారు. తరువాత కాలంలో మాది ఉజ్బెక్ అజర్బైజాన్, తుర్క్మెనిస్థాన్ లీగ్ అన్నది. పాకిస్థాన్ పంజాబీ నాయకులు తమ మూలాలు టర్కీలో ఉన్నాయని ఇంకో వాదన తెచ్చారు. ప్రస్తుతం టర్కీతో ఫిక్స్ అయిపోయారు. పాకిస్థాన్ పంజాబీ బ్యాచ్ పూర్తిగా పాకిస్థాన్ రాజకీయాలు, ఆర్మీని శాసిస్తాయి. పాకిస్థాన్ అనే నైసర్గిక స్వరూపంలో బలూచ్, ఫష్తూన్, సింధీలు మైనారిటీలు అయిపోయా రు. ఈ ఆటలో పాకిస్థాన్ క్రూర క్రీడలకు మిగ తా ప్రాంతాలు బలైపోతూనే ఉన్నయి. కాబట్టే ఈ తెగలు ఇప్పుడు పాకిస్థాన్ ఆర్మీకి చుక్కలు చూపిస్తున్నయి. స్వతంత్ర దేశాలుగా ప్రకటించుకుంటున్నయి. ఇందులో మనం ప్రధానంగా చర్చించుకోవాల్సింది టర్కీ, సౌదీ అరేబియా, పాకిస్థాన్, ఇరాన్ మధ్యలో జరుగుతున్న ఖలీఫా ఆధిప త్య పోరాటం. ఇస్లాం పుట్టింది సౌదీలో. మొదట్లో సౌదీ తన ఆధిపత్యం ప్రదర్శించుకున్నది. తర్వాత కాలంలో మతతత్వా న్ని పక్కనపెట్టి ఆధునికత వై పు నడిచారు. ఒకానొక సమయంలో పాకిస్థాన్ అరబ్ రిప్రజెంటేషన్ కోసం పాకులాడింది. ఇదే సమయంలో ఇస్లామిస్ట్ ఫండమెంటల్ రాడికలిస్ట్ అయిన ఎర్డోగన్ టర్కీలో అధికారం చేపట్టాడు. ఆర్థికంగా బలమైన టర్కీ పాకిస్థాన్కు కశ్మీరి విషయంలో మద్దతిస్తూ, తన ఆధిపత్యం చెలాయిస్తూ వచ్చింది. తన దాయాది అయిన సిరియాలోని షియా అల్ బషర్ ప్రభుత్వాన్ని కూల్చడంలో ప్రధాన పాత్ర వహించింది. ఇప్పటి పాకిస్థాన్ ఆర్థిక దుర్భర పరిస్థితికి ఇస్లామిస్ట్ ఖలీఫా అయ్యే కోరిక కూడా ఒకటి. భారీ భూ కంపంలో భారత సహాయం పొందిన టర్కీ లాంటి దేశానికి ఎలాంటి కృతజ్ఞత లేదు. ఎర్డోగన్ ప్రభుత్వానికి ఇస్లామిజం తప్పి స్తే ఇంకో ఆలోచన లేదు. అదే బాటలో పాకిస్థాన్ ఉన్నది. ఒక టెర్రరిస్ట్ నేషన్గా గుర్తింపు పొందిన పాక్ ఏనాటికైనా నాలుగు ముక్కలవడం ఖాయం! ఇప్పటికైనా పాక్ కాస్త తెలివి తెచ్చుకొని ఉగ్రవాదాన్ని తరిమేయడంలో భారత్తో కలిసి పనిచేయాలి. లేదంటే ఎన్నటికైనా పాకిస్థాన్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. సంయమనంతో, బాధ్యతతో మెలగవలసిందిగా సాటి భారతీయులకు మా సవినయ విజ్ఞప్తి. సామాజిక మాధ్యమాల మూసోద్వేగాలలో కొట్టుకుపోవద్దు. సౌత్ ఏషియాలో మనమే అందరికీ ఆదర్శం.

## ఈనెల 22 న హనుమాన్ జయంతి వేడుకలు :- డాక్టర్ మల్లు వెంకటరెడ్డి



కర్నూలు : ఈనెల 22న హనుమాన్ జయంతి వేడుకలను ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఐదు కేంద్రాలలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకుడు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన ధార్మిక సంస్థల ప్రతినిధుతో కలిసి బ్యానర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓర్వకల్లులోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, హొలగుందలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, గోనెగండ్ల లోని శ్రీసీతారామాంజనేయ స్వామి దేవస్థానం, నందికొట్కూరు లోని శ్రీరామాలయం, జూపాడుబంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం లలో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం వేకువ ఝామున ఆయా దేవాలయాల ప్రధాన అర్చకుల బృందం శ్రీఆంజనేయ స్వామి వారి మూలమూర్తికి పంచామృతాభిషేకాదులు నిర్వహించి, సింధూరాభిషేకం చేసి, నూతన పట్టువస్త్రాలు, ఆభరణాలు ధరింపజేసి, వివిధ రకాల పూలమాల లతో సుందరంగా అలంకరించి, ఆకుపూజ, విశేషార్చనలు చేసి మంగళహారతి ఇచ్చి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారని ఆయన తెలిపారు. హనుమాన్ ఛాలీసా పారాయణం, స్థానిక భజన బృందాలచె భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు యువతలో భక్తి భావన కలిగించి, శక్తి ఉపాసకులవుటకు స్థానిక భక్తాదులచే శోభాయాత్రలు, భక్తులకు ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, విశ్రాంత జిల్లా వైద్యాధికారి పూజారి మోక్షేశ్వరుడు, పలువురు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

# మంగళవారం అనంతపురం అర్బన్ మినీ మహానాడు

**ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో కమ్మ భవన్ లో భారీ ఏర్పాట్లు**

**పలు కీలక తీర్మాణాలకు ఆమోదం తెలిపే అవకాశం**

**అధికారంలోకి వచ్చాక తొలి మహానాడు.. భారీగా తరలిరానున్న క్యాడర్**



అనంతపురం అర్బన్ : కమ్మభవన్ వేదికగా ఈ నెల 20 వ తేదీ మంగళవారం రోజున అనంతపురం అర్బన్ నియోజకవర్గ మహానాడు జరగనుంది. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. సోమవారం మహానాడుకు సంబంధించిన టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ, నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు. మహానాడులో ఎలాంటి తీర్మాణాలు చేయాలన్నది చర్చించారు. గత రెండేళ్లలో మరణించిన వారికి సంతాపం తెలపాలని నిర్ణయం తీసుకున్నారు. అర్బన్ లో చేపట్టబోయే కార్యక్రమాల గురించి తీర్మాణాలు ఉంటాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెల్లడించారు. పార్టీ తరుపున భవిష్యత్ లో చేపబట్టబోయే వాటి గురించి అలాగే పార్టీని ఇంకా బలోపేతం చేసే అంశాల మీద చర్చించినట్టు చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా క్యాడర్ ను సన్నద్ధం చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం తర్వాత కమ్మ భవన్ లో మహానాడుకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. పార్టీ ముఖ్య నాయకులతో కలిసి కొన్ని సూచనలు చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి మహానాడు కావడంతో అర్బన్ నియోజరవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని విభాగాల వారు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు.

### కూటమి ప్రభుత్వంతో

# విద్యాభివృద్ధి మంత్రి కందుల దుర్గేష్

**ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్" వారి డీఎస్సీ ట్రై మెథడ్స్ మెటీరియల్ ను లాంఛ్ చేసిన మంత్రి దుర్గేష్**

**డీఎస్సీ అభ్యర్థులకు రాయితీపై మెటీరియల్ అందించాలని విషయ నిపుణులు బాలరాజుకు సూచన**



అమరావతి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతో విద్యారంగ అభివృద్ధి జరుగుతోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.సోమవారం వెలగపూడి సచివాలయంలోని రెండవ బ్లాక్ లో తన ఛాంబర్ లో మంత్రి కందుల దుర్గేష్ తన చేతుల మీదుగా ఎంతో మందిని టీచర్లుగా తీర్చిదిద్దిన "ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్" వారి డీఎస్సీ ట్రై మెథడ్స్ మెటీరియల్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అకాడమీ పాఠ్యపుస్తకాల ఆధారంగా, ప్రస్తుత సిలబస్ ప్రకారం గణితం, విజ్ఞాన, సాంఘిక శాస్త్రం ట్రై మెథడ్స్ మెటీరియల్ ను రూపొందించిన విషయ నిపుణులు బాలరాజును మంత్రి దుర్గేష్ అభినందించారు. దీంతో పాటు 1500కు పైగా బిట్స్ కలిగిన బుక్ లెట్ సైతం ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్నఅభ్యర్థుల్లో స్వీయ లోపాలు సవరించుకునే ప్రాక్టీస్ బిట్స్ తో పాటు గత పరీక్షల్లో ఇచ్చిన ప్రశ్నాపత్రాలతో ఉన్న మెటీరియల్ అభ్యర్థులకు ఉపకరిస్తుందని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం 16 వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించిన నేపథ్యంలో ఎస్జీటీ అభ్యర్థులకు మేలు చేసేలా మెటీరియల్ రూపొందించారని ప్రశంసించారు. రాష్ట్ర విద్యార్థులకు రాయితీపై మెటీరియల్ అందించాలని, అదే విధంగా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న శిక్షణా తరగతుల్లో డీఎస్సీ అభ్యర్థులకు అవసరమైన మెలకువలు అందించాలని తెలిపారు. సమాజాభివృద్ధిలో విద్యారంగానిది కీలకపాత్ర అని మంత్రి దుర్గేష్ అన్నారు. కూటమి సర్కార్ తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణలతో విద్యారంగానికి పునర్వైభవం వచ్చిందన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలి


**పదవీ విరమణ పొందిన కూడేరు పి.ఎస్ మహిళా హెూంగార్డుకు ఘనంగా సన్మానం**

**మహిళా హెూంగార్డును సత్కరించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్**




అనంతపురం : ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకుంటూ పదవివిరమణ తర్వాత కుటుంబంతో ఆరోగ్యంగా ఉండాలని పోలీస్ శాఖ తరపున మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఏ కష్టం వచ్చినా పోలీస్ శాఖ తోడుగా ఉంటుందని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు సుదీర్ఘ కాలంగా జిల్లా పోలీసు శాఖకు సేవలందించి పదవీ విరమణ పొందిన కూడేరు పోలీసు స్టేషన్ మహిళా హెూంగార్డు కృష్ణవేణిను జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఈరోజు ఘనంగా సన్మానించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఛేంబర్లో పూలమాల, శాలువలతో ఆమెను సత్కరించారు. జిల్లా పోలీసుశాఖకు అనుబంధంగా హెూంగార్డు విధుల్లో చేరి మంచి సేవలు అందించారని ఈసందర్భంగా గుర్తు చేశారు. సుదీర్ఘకాలం పనిచేసి రిటైర్డ్ అయ్యాక శేష జీవితం సుఖమయంగా ఉండాలని... కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఎస్పీ జగదీష్ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ఎస్ఐ జాఫర్ మరియు ఏ ఆర్ ఎస్ ఐ లు, సాటి హెూంగార్డులు, తదితరులు పాల్గొన్నారు.

## అణు ఇంధన చట్టాన్ని సవరించే యోచనలో కేంద్రం!



అణు ఇంధన చట్టానికి సవరణలు- కంపెనీల జవాబుదారీలో భారీ సడలింపులు ఇచ్చే యోచనలో కేంద్ర ప్రభుత్వం అణు ఇంధన నియంత్రణ వ్యవస్థ- ప్రైవేటు కంపెనీల భాగస్వామ్యాన్ని పెంచడానికి పెద్దపీట అణు విద్యుత్ రంగానికి సంబంధించిన చట్టాల్లో సవరణలు చేయాలని కేంద్ర సర్కారు యోచిస్తోంది. ఈ రంగాన్ని పర్యవేక్షించే ప్రభుత్వ నియంత్రణ సంస్థలోనూ సంస్కరణలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తద్వారా ప్రైవేటు పెట్టుబడులను ఈ విభాగంలోకి అనుమతించాలని కేంద్రం భావిస్తోంది. దీనివల్ల 2047 నాటికి 100 గిగావాట్ల అణు ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలనే భారతదేశ దీర్ఘకాలిక లక్ష్యం సాకారం అవుతుందని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. 'సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్'లో సవరణలు చేసి అణు ఇంధన ప్లాంట్ల నిర్మాణానికి పరికరాలను సప్లై చేసే కంపెనీల బాధ్యతను మరింత తగ్గించాలని భావిస్తున్నారు. భారత అంతరిక్ష రంగ నియంత్రణ సంస్థ పేరు 'ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్'. దీన్ని సంక్షిప్తంగా 'ఇన్ స్పేస్' అని పిలుస్తారు. దీన్ని 2020 సంవత్సరంలో ప్రారంభించారు. ఈ సంస్థ ఏర్పాటైనప్పటి నుంచి భారత్‌లోని అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థలకు ప్రోత్సాహం లభిస్తోంది. అచ్చం ఇదే తరహాలో అణు విద్యుత్ రంగ నియంత్రణ సంస్థ కూడా ఉండాలని కేంద్రం భావిస్తోంది. అందుకు అవసరమైన సంస్కరణలన్నీ చేయాలని ప్రభుత్వం అనుకుంటోంది. నియంత్రణ వ్యవస్థల్లో మార్పులు జరుగుతాయి : భారత అణు ఇంధన విభాగం "రాబోయే రోజుల్లో అణు విద్యుత్ రంగంలో ప్రైవేటు సంస్థలను మనం ప్రోత్సహించబోతున్నాం. అందుకు అనుగుణంగా అణు ఇంధన రంగ నియంత్రణ వ్యవస్థల్లో మార్పులు జరుగుతాయి. భారత్‌లో పెరుగుతున్న ఇంధన అవసరాలకు అనుగుణంగా అణు విద్యుత్ ఉత్పత్తిని పెంచుతాం" అని ఇటీవలే కేంద్ర అణు ఇంధన విభాగం అధికార వర్గాలు వెల్లడించాయి. ఆ ఒప్పందంతో భారత్‌కు వెసులుబాటు భారత్‌లో ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు విదేశీ అణు విద్యుత్ సంస్థలు కూడా ఆసక్తితో ఉన్నాయి. 2008లో జరిగిన భారత్ – అమెరికా పౌర అణు ఇంధన ఒప్పందం అమల్లో భాగంగా మరిన్ని అణు ఇంధన ప్లాంట్లను ఏర్పాటు చేసుకునే వెసులుబాటును భారత్ పొందింది. ప్రభుత్వ ప్రోత్సాహకాలు, వయబిలిటీ గ్యాప్ ఫండింగ్, సావరీన్ గ్యారంటీల ద్వారా దేశంలో అణు విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహించాలని భారత పార్లమెంటరీ కమిటీ ఒకటి గతంలో సిఫార్సు చేసింది. అణు ఇంధన చట్టం, సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్‌లలో సవరణలు చేయాలని కూడా ఈ కమిటీయే సూచించింది. ప్రైవేటుపై భారీ అంచనాలు క్యాప్టివ్ అణు విద్యుత్ అవసరాల కోసం 220 మెగావాట్ల సామర్థ్యం కలిగిన స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లను ఏర్పాటు చేయాలని భారత సర్కారు లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం భారతీయ కంపెనీల నుంచి ఇటీవలే న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బిడ్లను ఆహ్వానించింది. 2047 నాటికి భారత్ 100 గిగావాట్ల అణు విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలిగేలా ప్లాంట్లను ఏర్పాటు చేసే సామర్థ్యం ప్రైవేటు కంపెనీలకు ఉందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో206**

**ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాం**

**లక్ష్యాలకు అనుగుణంగా అధికారుల పని చేయాలి**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



పుట్టపర్తి, : ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శ్రీ సత్య సాయి జిల్లా లోని కలెక్టరేట్ లోని పిజీ ఆర్ ఎస్ అమలలో భాగంగా పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 206 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్, అభిషేక్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డి ఆర్ డి ఎ పి డి నరసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినుతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటే ఎందుకు మొక్కలు ఎన్ని అవసరము జాబితా ని సిద్ధం చేసి ఆయా హెచ్ ఓ డి లు జిల్లా అటవీ శాఖ అధికారికి పంపవలనని తెలిపారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలలో అమల లో విద్య శాఖ, ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ పెండింగ్లో ఉన్నాయని. త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఎంపీడీవోలకు, ఈఓపిఆర్డిల్లుకు రేపటి రోజు జిల్లా కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో పలు అంశాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందుకు హాజరుకావాలని తెలిపారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన వినతులను, డిఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో, ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని పరిష్కరించవలసిందిగా ఆదేశించారు.ఈరోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతలు 206.1. ఆమడగూరు మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దానిపై శ్రీ ప్రగతి విద్యానికేతన్ అనే ప్రైవేట్ విద్యా సంస్థ నిర్వహిస్తున్నారు. స్కూల్ కు సంబంధించిన అన్ని లైసెన్సులు రద్దుచేసి సదరు యజమానింపపై కఠిన చర్యలు తీసుకోవాలని. చీకిరేవులపల్లి పంచాయతీలోని ఏ రెడ్డి వారి పల్లి గ్రామంలో నివసించు సుధాకర్ వినతుల అందజేశారు.2. రొల్ల మండలం, దొమ్మరహట్టి గ్రామానికి చెందిన జయమ్మ. నాకు కొంత భూమి ఉన్నది బోర్లకు విద్యుత్ సరఫరా కోసం దరఖాస్తులు సమర్పించాను, ఎస్పీడీసీఎల్ వారికి పైకం డిడి రూపంలో చెల్లించాను. ట్రాన్స్ ఫార్మర్లు, స్తంభాలు, ఇతర మెటీరియర్లు ఇప్పించి, ఆ బోర్ల నుండి వ్యవసాయం చేసుకోవడానికి సహాయం చేయవలసిందిగా వినతుల అందజేశారు.3. తనకల్లు మండలం, మల్లు రెడ్డిపల్లి గ్రామ పొలం సర్వేనెంబర్ 861-1, విస్తీర్ణం 4.91 సాగు చేయుచున్నాను. నేను బెంగళూరుకి వలస పోయాను ఈ శ్రీరాములనే వ్యక్తి అతని పేరు మీద మాభూమి డిపట్ట చేయించుకుని ఉన్నాడు. సమగ్రంగా మా భూమిని సర్వే చేపించి నా పేరున డి పట్టా ఇవ్వవలసిందిగా కే బైరెడ్డి వినతులు అందజేశారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పలు సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు , పశుసంవర్ధక శాఖ జెడి సుభదాస్, సెరికల్చర్ జేడి పద్మావతి, ఏపీఎంఐపి పిడి సుదర్శన్, సిపిఓ విజయ్ కుమార్, ఎల్డిఎం రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివ రంగ ప్రసాద్, డీఎఫ్ఓ చక్రపాణి, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, డిపిఓ సమత, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీమతి సోనీ సహాని,ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ, ఫిరోజ్ బేగం , జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్ అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య, ఉమ్మడి జిల్లా జెడ్పి డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్ శాఖాధికారి రామకృష్ణ, క్రీడల శాఖ అధికారి ఉదయ భాస్కర్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సొంత మండలానికి రోడ్డు వేయించుకోలేని దద్దమ్మ తోపు ప్రకాష్ రెడ్డి

**ఓట్లు వేస్తారా లేదా అని చూసి రోడ్లు వేస్తారా**

**కనగానపల్లి మండలంలో రోడ్డు ప్రారంభోత్సవంలో**

**ఎమ్మెల్యే పరిటాల సునీత**

**ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని మర్చిపోలేదు**

**వచ్చే నెలలోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం.. ఎమ్మెల్యే సునీత**





రాప్తాడు : సొంత మండలంలో కూడా గ్రామాలకు రోడ్లు వేయించలేని దద్దమ్మ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అని... రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. కనగానపల్లి మండలం, బాళేపాళ్యం - నెమలివరం గ్రామాల మధ్య నూతనంగా నిర్మించిన 3కిలోమీటర్ల బీటీ రోడ్డును ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామానికి రోడ్డు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల ముందు గ్రామానికి రోడ్డు వేస్తానని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం 2కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 3కిలోమీటర్ల రోడ్డును నిర్మించారు. ఈ రోడ్డును సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే సునీత పంచాయతీ నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో రోడ్డు సమస్య ఉందని సర్పంచ్ లక్ష్మీనారాయణ చాలాసార్లు



చెప్పారని.. అయితే ఆయన మరణించడం చాలా బాధాకరమని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు వేసి గ్రామానికి వచ్చినట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. గత ఐదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు ఉన్న గ్రామాల్లో కనీసం గుంతలు పడ్డ రోడ్లకు మట్టి కూడా వేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో ఎక్కడ రోడ్డు సమస్య ఉన్నా.. తక్షణం నిధులు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టినట్లు వివరించారు. ఇప్పటికే 65 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణాలు జరిగినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. మరోవైపు ఎన్నికలకు ముందే ఇచ్చిన ఏ ఒక్క హామీని విస్మరించేది లేదని... కచ్చితంగా హామీలు త్వరలోనే నెరవేరుస్తామని స్పష్టం చేశారు. వచ్చే నెలలో అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలు రైతులకు అందజేస్తామన్నారు. అలాగే తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉన్నా.. వారికి 15వేల రూపాయల ప్రకారం సాయం అందుతుందన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు అందిస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.

**కాలం చెల్లిన వాహనాలను వేలం వేయాలి.**

**ప్రభుత్వ నిబంధనలను అనుసరించి**

**మాత్రమే సాధారణ బదిలీలు చేపట్టాలి.**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**



అనంతపురం, : పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు రామ్మోహన్, తిప్పేనాయక్, ఆనంద్, వ్యవసాయ శాఖ జేడి ఉమా మహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి 460 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు నుండి స్వీకరించిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సదరు అర్జీలను నిర్ణీత గడువులోగా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యతగా పరిష్కరించాలన్నారు.ప్రతి అర్జీని సమగ్రంగా పరిశీలించి వాటిలో పేర్కొన్న సమస్యలపై ఆచారణాత్మకమైన పరిష్కారం కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే కార్యాలయాలకు విచ్చేసే ప్రజలతో సైతం మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు.ప్రభుత్వ నిబంధనలను అనుసరించి మాత్రమే సాధారణ బదిలీలు చేపట్టాలి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసి,సాధారణ బదిలీలు చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ,ఆ ఉత్తర్వులలోని నిబంధనలను అనుసరించి మాత్రమే జిల్లా అధికారులు తమ పరిధిలోని ఉద్యోగులను బదిలీ చేయాల్సి ఉంటుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉత్తర్వులలోని నిబంధనలను ఏమాత్రం అతిక్రమించరాదన్నారు.కాలం చెల్లిన వాహనాలను వేలం వేయాలి.వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో నిరుపయోగంగా ఉన్న కాలం చెల్లిన వాహనాలను నిబంధనలను అనుసరించి వేలం వేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఇందుకు సంబంధించి జిల్లా రవాణా కమిషనర్ కు అధికారులు లేఖలు రాస్తే వాటికి అనుగుణంగా మోటార్ వాహన ఇన్స్పెక్టర్లను ఆయా కార్యాలయాలకు పంపు తారన్నారు. వాహనాలు ఉంచిన లొకేషన్ సైతం డి టి సి కి తెలియజేయాలన్నారు. వారు ఆ కార్యాలయంలోని వాహనాలను పరిశీలించి వాటి స్థితిగతులపై నివేదిక అందిస్తారని సూచించారు. అలాగే కార్యాలయంలోని పనికిరాని ఈ వేస్టేజ్ మరియు ఇతర సామాగ్రిని సైతం నియమ నిబంధనల మేరకు వేలం వేయాలని, అందుకు సంబంధించి వారి శాఖలకు చెందిన ఉన్నతాధికారుల నుంచి అనుమతి పొందాలన్నారు. వేలం వేసిన అనంతరం సంబంధిత రికార్డుల్లో వివరాలను పొందుపరచి ఆ రికార్డుల నుంచి వాటిని తొలగించాలన్నారు. ఈ ప్రక్రియను జూన్ 20వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డిసిఓ అరుణకుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యుఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలిం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిఈఓ ప్రసాద్ బాబు, సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు,డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్,డిటిసి వీర్రాజు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి సోషల్ వెల్ఫేర్ జేడి రాధిక, ,డి టి డబ్ల్యు ఓ రామాంజనేయులు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలి

**జిల్లాలో 20 చెరువులు 100 శాతం నిండాయి**

**మరో 20 చెరువులు 75 శాతం నిండాయి**

**పరిసర ప్రాంత ప్రజలు మరియు ఆయకట్టు పరివాహక గ్రామాల ప్రజలు అనునిత్యం అప్రమత్తంగా ఉండాలి..**

**అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రాకూడదు**

**అత్యవసర పరిస్థితులలో సహాయం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు 8500292992 కాల్ చేయాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**



అనంతపురం, : భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తెలిపారు. భారీ వర్షాల వల్ల జిల్లాలో 20 చెరువులు 100 శాతం నిండాయన్నారు. మరో 20 చెరువులు 75 శాతం నిండాయన్నారు. కనుక పరిసర ప్రాంత ప్రజలు మరియు ఆయకట్టు పరివాహక గ్రామాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రాకూడదని సూచించారు.అత్యవసర పరిస్థితులలో సహాయం కొరకు జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు 8500292992 కాల్ చేసి వివరాలు తెలపాలన్నారు.

**100 శాతం నిండిన చెరువుల వివరాలు..**

బెలుగుప్ప మండలం బీజకుందరి ఎంఐ ట్యాంక్ (సీర్పి)గార్లదిన్నె మండలంలోని పెనకచర్ల, ఎర్రగుంట్ల, కోటంక.గుత్తి మండలంలోని గుత్తి ఎంఐ ట్యాంక్ (ఆర్ఏటి), మామదురు ట్యాంక్, ములవాని చెరువు, బ్రాహ్మణపల్లి ఊర చెరువు.గుంతకల్లు మండలంలోని నాగసముద్రం ఎంఐ ట్యాంక్, రాగులపాడు చెరువు, ఊర చెరువు.పామిడి మండలంలోని అనుంపల్లి ఎంఐ బిగ్ ట్యాంక్, బూదవాని చెరువు, పాళ్యం ఎంఐ ట్యాంక్, సూరకాయలపేట చెరువు.పెద్దవడుగూరు మండలంలోని చిత్రచేడు ఎంఐ ట్యాంక్.రాప్తాడు మండలంలోని గొందిరెడ్డిపల్లి ట్యాంక్.వజ్రకరూరు మండలంలోని పల్లెచెరువు, జిల్లేదార్ చెరువు, చెట్టికుంట చెరువులు పూర్తిగా 100 శాతం నిండాయి.

**75 శాతం నిండిన చెరువుల వివరాలు..**

అనంతపురం రూరల్ పరిధిలోని కామారుపల్లి ట్యాంక్, కురుగుంట ట్యాంక్, కొడిమి, పాములాయి ట్యాంక్.ఆత్మకూరు మండలంలోని మదిగుబ్బ ట్యాంక్, తోపదుర్తి బిగ్ ట్యాంక్.బుక్కరాయసముద్రం మండలంలోని అనంతసాగర్ (అనంతపురం) ట్యాంక్, చెన్నంపల్లి చిన్నకృష్ణమ్మ ట్యాంక్, కెకె.అగ్రహారం ట్యాంక్.గుంతకల్లు మండలంలోని పికె.చెరువు, వైటి.చెరువు ఎంఐ ట్యాంక్.పామిడి మండలంలోని రామగిరి ట్యాంక్.రాప్తాడు మండలంలోని బుక్కచెర్ల ట్యాంక్, ఊరుముందర చెరువు (బండమీదపల్లి ట్యాంక్).ఉరవకొండ మండలంలోని బూదిగవి ట్యాంక్.విడపనకల్లు మండలంలోని డొనేకల్ ట్యాంక్, హావళిగి ఆనికట్ స్కీం.వజ్రకరూరు మండలంలోని భూమిరెడ్డికుంట, దాసప్పకుంట, జె.రామాపురం ఎంఐ ట్యాంక్ 75 శాతం నిండాయన్నారు. ఆయా పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 67 ఫిర్యాదులు

### విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం......



నంద్యాల జిల్లా **మే 19:** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ . యుగంధర్ బాబు ఫిర్యాదిదారుల నుంచి 67 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.




# రైతులకు 90% సబ్సిడీతో విత్తన వేరుశనగ కాయల పంపిణీ చేయాలి:

### సీపీఐ డిమాండ్



శింగనమల,**మే 19:** శింగనమల నియోజకవర్గం, మండలవ్యాప్తంగా ముందస్తు వర్షాల కారణంగా రైతులు భూములను దుక్కులు చేసి పంట సాగుకు సిద్ధమవుతున్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వమే రైతులకు తగిన మద్దతు ఇవ్వాలని,90% శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాల పంపిణీ తక్షణమే ప్రారంభించాలని సీపీఐ శింగనమల మండల సమితి డిమాండ్ చేసింది.సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో,సీపీఐ మండల కార్యదర్శి ఎం.మధు యాదవ్, సహాయ కార్యదర్శి చేనేత మధు ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మధు యాదవ్ మాట్లాడుతూ,"సకాలంలో వర్షాలు కురుస్తున్నప్పటికీ, ఇప్పటికీ వ్యవసాయ శాఖ గోదాముల్లో విత్తనాల నిల్వలు సిద్ధంగా లేకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది.ప్రతి ఎకరాకు మూడు బస్తాలు వేరుశనగ విత్తనాలు అందించాలి. గతంలో వర్షాభావం వల్ల నష్టపోయిన రైతులు ఇప్పటికీ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలి" అని పేర్కొన్నారు.అంతేకాక, విత్తన శుద్ధి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నారప్ప,వెంకటరెడ్డి,జి.రామకృష్ణ, రామాంజనేయులు,బాలిరెడ్డి, ముత్యాలు,సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలకు కృతజ్ఞతలు తెలిపిన వెంకటలక్ష్మిపతి:-

### అనంతను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు.!





అనంతపురం,**19:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన వెంకటలక్ష్మిపతి,రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులతో కలిసి పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా తనకు అందించిన బాధ్యతకు కృతజ్ఞతలు తెలిపారు.అవకాశాన్ని పొందిన వెంటనే వెంకటలక్ష్మిపతి,పార్టీకి మరింత సేవ చేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. నాయకులతో మాట్లాడిన అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తరువాత,ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, పార్టీ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేస్తూ కక్షపూరిత ధోరణి అవలంబిస్తోంది" అని తీవ్రంగా విమర్శించారు.అలాగే, నాయకులందరూ సమన్వయంతో పని చేస్తూ,కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,పార్టీ బలోపేతానికి పాటుపడాలని సూచించారు. పార్టీ కార్యకర్తలు,నాయకులు ఏకతాటిపై కృషి చేస్తే,ప్రజలు నిజాన్ని గుర్తించి మళ్లీ వైయస్సార్ సీపీకి భరోసా ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నేడే మెగా రక్తదాన శిబిరం.. తారక్ చేయూత చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ అంకె రామంజి



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణములో ఈనెల 20వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మెగా రక్తదాన శిబిరమును నిర్వహిస్తున్నట్లు తారక్ చేయుట చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు అంకె రామాంజనేయులు ఉపాధ్యక్షులు వెంకటేష్, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ తుకారాం, ముత్యాలు, రమేష్, నవ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ నందమూరి తారకరామారావు జన్మదినం సందర్భంగా ఈ మెగా రక్తదాన శిబిరమును నిర్వహించడం మాకెంతో ఆనందదాయకంగా ఉందని తెలిపారు. రక్తదానం చేసిన వారికి ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కలదు అని వారు తెలిపారు. ఇప్పటికే తారక్ చేయుట చారిటబుల్ ట్రస్టు, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున ఈ మెగా రక్తదాన శిబిరంలో రక్తము ఇచ్చేందుకు అధిక సంఖ్యలో ప్రజలు ముందుకు రావాలని, ఈ శిబిరమును విజయవంతం చేయాలని వారు తెలిపారు.

# ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతపురం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీరామ్.



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని ధర్మవరం ఎక్సైజ్ ప్రొఫెషన్ స్టేషన్ను అనంతపురం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రికార్డులను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నవోదయం 2.0 విజయవంతం చేయడం కొరకు విలువైన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. నాటు సారాయి ను పూర్తిగా తొలగించుటకు అధికారులు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. దీర్ఘకాలిక కేసులను త్వరితంగా పరిష్కరించాలని తెలిపారు. అనంతరం ఎక్సైజ్ స్టేషన్ యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఎక్సైజ్ సీఐ చంద్రమణి, సిబ్బంది పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.

### కాలం చెల్లిన వాహనాలను వేలం వేయాలి.

### ప్రభుత్వ నిబంధనలను అనుసరించి మాత్రమే సాధారణ బదిలీలు చేపట్టాలి.

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.

అనంతపురం, : పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు.అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు రామ్మోహన్, తిప్పేనాయక్, ఆనంద్, వ్యవసాయ శాఖ జేడి ఉమా మహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి 460 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు నుండి స్వీకరించిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సదరు అర్జీలను నిర్ణీత గడువులోగా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యతగా పరిష్కరించాలన్నారు.ప్రతి అర్జీని సమగ్రంగా పరిశీలించి వాటిలో పేర్కొన్న సమస్యలపై ఆచారణాత్మకమైన పరిష్కారం కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే కార్యాలయాలకు విచ్చేసే ప్రజలతో సైతం మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు.






### ప్రభుత్వ నిబంధనలను అనుసరించి మాత్రమే సాధారణ బదిలీలు చేపట్టాలి.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసి,సాధారణ బదిలీలు చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ,ఆ ఉత్తర్వులలోని నిబంధనలను అనుసరించి మాత్రమే జిల్లా అధికారులు తమ పరిధిలోని ఉద్యోగులను బదిలీ చేయాల్సి ఉంటుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉత్తర్వులలోని నిబంధనలను ఏమాత్రం అతిక్రమించరాదన్నారు.

### కాలం చెల్లిన వాహనాలను వేలం వేయాలి.

వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో నిరుపయోగంగా ఉన్న కాలం చెల్లిన వాహనాలను నిబంధనలను అనుసరించి వేలం వేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఇందుకు సంబంధించి జిల్లా రవాణా కమిషనర్ కు అధికారులు లేఖలు రాస్తే వాటికి అనుగుణంగా మోటార్ వాహన ఇన్స్పెక్టర్లను ఆయా కార్యాలయాలకు పంపుతారన్నారు. వాహనాలు ఉంచిన లోకేషన్ సైతం డి టి సి కి తెలియజేయాలన్నారు. వారు ఆ కార్యాలయంలోని వాహనాలను పరిశీలించి వాటి స్థితిగతులపై నివేదిక అందిస్తారని సూచించారు. అలాగే కార్యాలయంలోని పనికిరాని ఈ వేస్టేజ్ మరియు ఇతర సామాగ్రిని సైతం నియమ నిబంధనల మేరకు వేలం వేయాలని, అందుకు సంబంధించి వారి శాఖలకు చెందిన ఉన్నతాధికారుల నుంచి అనుమతి పొందాలన్నారు. వేలం వేసిన అనంతరం సంబంధిత రికార్డుల్లో వివరాలను పొందుపరచి ఆ రికార్డుల నుంచి వాటిని తొలగించాలన్నారు. ఈ ప్రక్రియను జూన్ 20వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డిసిఓ అరుణకుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలిం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిఈఓ ప్రసాద్ బాబు, సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు,డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్,డిటిసి వీర్రాజు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి సోషల్ వెల్ఫేర్ జేడి రాధిక, ,డి టి డబ్ల్యూ ఓ రామాంజనేయులు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ నేత సుందరయ్య గారి అడుగుజాడల్లో పయనిద్దాం - సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్ పిలుపు




నంద్యాల జిల్లా డోన్ : కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకై వారు పయనించిన అడుగుజాడల్లో పయనిద్దామని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. సోమవారం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ నాయకులు %ూా:ూా%.చిన్న రహిమాన్ అధ్యక్షత వహించారు.వర్ధంతి కార్యక్రమ ప్రారంభానికి ముందు సీనియర్ నాయకులు కొండయ్య కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ఉద్దేశించి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్, సీపీఎం పార్టీ పట్టణ మండల కమిటీ సభ్యులు శివరాం, భాస్కర్ రెడ్డి, మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,నీతినిజాయితీ నిరాడంబరతకు ఆయనకు ఎవ్వరూ సాటి లేరు సుందరయ్య తనకు పిల్లలు పుడితే ఎక్కడ స్వార్థం పెరుగుతుందో అనే ఆలోచనతో తను పెళ్లి చేసుకునే సందర్భంలో ఆయన భార్య అంగీకారంతో ఇద్దరూ మాట్లాడుకుని పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకుని భారతదేశ ప్రజలే మన పిల్లలుగా భావించి సమసమాజ స్థాపన కోసం ప్రజలందరికీ గూడు, కూడు, విద్య వైద్యం ఉపాధి కులం మతం లేని సమాజ నిర్మాణం కోసం కృషి చేద్దామని భార్యను ఒప్పించిన మహా నాయకుడు చిన్నతనం నుండి దళిత బలహీన వర్గాల ప్రజల సమస్యల పైన నిరంతర పోరాటం చేశాడు. పార్లమెంటుకు సైకిల్ పైన వెళ్లి పార్లమెంటులో ప్రజల సమస్యలను త్రాగునీరు సాగునీరు రైతులకు గిట్టుబాటు ధర ప్రాజెక్టుల నిర్మాణంపై ఆయన చట్టసభల్లో మాట్లాడుతున్నప్పుడు నెహ్రూ ఆయన చెప్పే విషయాలను నోట్ చేసుకుని చట్టసభల్లో మిగతా సభ్యులకు సుందరయ్య చెప్పిన విషయాలను అర్థం చేసుకొని ఆయనలాగా మాట్లాడాలని ఆదర్శంగా చెప్పేవాడు.సుందరయ్య గారు మరణించి 40 సంవత్సరాలు పూర్తయిన ఇప్పటికీ ఆయన ఆదర్శలను భారతదేశ కార్మిక, కర్షక, ఉద్యోగ వర్గాలు ఆయన త్యాగాన్ని కొనియాడుతున్నాయి. సుందరయ్య గారు తన చివరి శ్వాస వదిలేవరకు సమ సమాజ నిర్మాణం సోషలిజం అజేయమంటూ పెట్టుబడుదారుల గుండెల్లో దడ పుట్టించిన మహా నేత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ యొక్క అధికారాన్ని కాపాడుకోవడం కోసం కులాన్ని మతాన్ని అడ్డం పెట్టుకొని మత విద్వేషాలను రెచ్చగొడుతూ కార్పొరేటర్ శక్తుల సహకారంతో ధనం మదంతో ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నది భారత ప్రజల సమస్యలను పక్కనపెట్టి ఓటు రాజకీయాలు చేస్తున్నారు. ఓటు రాజకీయాలు చేస్తున్న బిజెపి కూటమి ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి ఇలాంటి రాజకీయ విధానాలు మారాలంటే సుందరయ్య గారు చూపినటువంటి అడుగుజాడల్లో పయనించి సమ సమాజ స్థాపన సోషలిస్టు వ్యవస్థ స్థాపన కోసం కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు,రైతు సంఘం మండల కార్యదర్శి నాగమద్దయ్య,అబ్దుల్లాతిఫ్, రామ్మూర్తి,తారకరామ్ నగర్ సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి అక్బర్ బాషా,మా భాష,నాగ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో ప్రజా సమస్యలను పరిష్కరించండి

### పిజిఆర్ఎస్ దరఖాస్తులకు ఖచ్చితమైన పరిష్కారం చూపండి

### పిజిఆర్ఎస్ కు 213 దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల,:ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను మానవతా దృక్పథంతో ఆలోచించి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను మానవతా దృక్పథంతో ఆలోచించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. పరిష్కారం కాని సమస్యలు నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే ఏ విధంగా చేస్తే సమస్య పరిష్కారం అవుతుందో ఆలోచించాలన్నారు. స్వీకరించిన ప్రతి సమస్యకు ఖచ్చితమైన పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారుల వినతులను సక్రమంగా పరిష్కరించని కారణంగా 49 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని వీటన్నింటివి నాణ్యతతో తక్షణమే పరిష్కరించాలన్నారు. విఐపి దరఖాస్తులకు సంబంధించి పెండింగ్ లో వున్న 62 అర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారుల అభిప్రాయ సేకరణకు సంబంధించి ఇప్పటి వరకు 43.15 శాతం సేకరించడం జరిగిందని పెండింగ్లో ఉన్న డేటాను త్వరితగతిన సేకరించేలా చర్యలు తీసుకోవాలని డిఎల్డిఓలను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో భాగంగా మన మిత్ర క్యాంపెయిన్ కు సంబంధించి ఇంకా 13,724 పెండింగ్ ఉందని, వర్క్ ఫ్రమ్ హోంకు సంబంధించి 2367 పెండింగ్లో ఉన్నాయని సంబంధిత సర్వేను వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే మిస్సింగ్ సిటిజన్స్ కు సంబంధించి 712, సిటిజెన్ ఈకేవైసి 2,34,772 మందికి పెండింగ్ లో ఉన్నాయన్నారు. చిల్డ్రన్ విథౌట్ ఆధార్ 7800, హౌసింగ్ ఇమేజ్ జియో కోఆర్డినేట్ కు సంబంధించి 626 పెండింగులో ఉన్నాయని వాటిని తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.





### పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.

1) దొర్నిపాడు మండలం చాకిరాజువేముల గ్రామ కాపురాస్తురాలు రమాదేవి తన భర్త మరణించి సంవత్సరం అవుతుందని... తనకు ఇద్దరు పిల్లలున్నారని ఎలాంటి జీవనాధారం లేని నాకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. 2) బేతంచెర్ల మండల కేంద్రంలోని కాపురస్తూరాలు పద్మావతమ్మ తనకు సర్వే నంబర్ 527/1%దీ% లో 0.42 సెంట్లు బేతంచెర్ల బైపాస్ రోడ్డు కు తీసుకున్నారని... సంబంధిత పొలంలో బావి మరియు ఒక రూం ఉందనీ పొలానికి మాత్రమే డబ్బులు మంజూరు చేశారు కానీ బావికి రూంకి డబ్బులు మంజూరు చేయలేదని... నా సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.3) కోవెలకుంట్ల మండల కేంద్రానికి చెందిన అబ్దుల్ రెహమాన్ తనకు సర్వే నంబర్ 55/%ూ3ూ% లో 1.36 సెంట్ల పట్టా భూమి ఉన్నదనీ... సంబంధిత భూమి నిషేధిత జాబితాలో ఉన్నట్లు ఆన్లైన్లో, రెవెన్యూ రికార్డులలో పట్టా భూమిగా ఉందనీ... ఆన్లైన్లో నిషేధిత భూమి నుంచి తొలగించవలసినదిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 213 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# ఘనంగా జరిగిన పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలు.. సిపిఎం పార్టీ నాయకులు.



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలను సిపిఎం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు భాషా, పెద్దన్న, మారుతి, రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత ఆదర్శవంతమైన నాయకులలో అగ్రగామి పుచ్చలపల్లి సుందరయ్య అని, రాజకీయ విభేదాలతో నిమిత్తం లేకుండా వారిని అభిమానించేవారు, రాష్ట్రంలో కమ్యూనిస్టులు ఉద్యమంలోనూ వెలుపలలుగా ఉన్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో సైతం యవ్వనములో ఉన్నత విలువలు పాటించి నెహ్రూ లాంటి వారి అభిమానాన్ని సైతం చురుగున్న మహా వ్యక్తి అని అంతేకాకుండా రాజకీయంగా విభేదించే వారిని సైతం ఆయన గౌరవించే వారిని తెలిపారు. నిబద్ధత కలిగిన అసాధారణ వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ, పోరాట విలువల్లో నుంచి సుందరయ్య లాంటి మహనీయులు రాజకీయాల్లో అడుగుపెట్టడం జరిగిందని తెలిపారు. సమాజం కోసం త్యాగం చేయడం, ప్రజల పట్ల నమ్రత, నమ్మకం, పోరాటాల పట్ల నిబద్ధత, మార్క్సిస్ట్ సిద్ధాంతం పట్ల అచంచల విశ్వాసము గల ఆయన వ్యక్తిత్వం రూపొందించుకోవడం జరిగిందని తెలిపారు. నేడు వారు మన ముందు లేకపోయినా వారు నిర్మించిన ఉద్యమం, చూపించిన బాట, నెలకొల్పిన విలువలు సజీవంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయూబ్ ఖాన్, ఆదినారాయణ, వెంకటస్వామి, నారాయణస్వామి, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంటిలో చోరీ



సోమందేపల్లి:: మండల కేంద్రమైన సోమందేపల్లి లోని ద్వారక మయి నగర్ లో తాళం వేసిన ఇంటిలో దుండగులు చోరీకి పాల్పడిన ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికంగా నివాసముంటున్న అతీఖ్ కుటుంబ సభ్యులతో కలిసి రెండు రోజుల క్రితం స్వగ్రామమైన బ్రహ్మ పల్లి కు వెళ్ళడం జరిగింది. ఇంటిలో ఎవరూ లేని విషయాన్ని గ్రహించిన దుండగులు తాళాలు పగలు గొట్టి ఇంటిలోకి చొరబడ్డారు. బీరువా లో ఉన్న ఒకటిన్నర తులం విలువైన నాలుగు బంగారు ఉంగరాల తోపాటు వెండి చెవి కమ్మలు, కాలు పట్టీలు, 4 వేలు నగదు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు వాపోయాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. క్లూస్ టీం సభ్యులు కూడా వచ్చి పరిశీలించారు.

# చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు




సోమందేపల్ల : మండల కేంద్రమైన సోమందేపల్లి లో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకుడు చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేశారు. నిండూ నూరేళ్ళు ఆయూరారోగ్యలతో ఉండాలని పెద్దమ్మ ఆలయం లో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజేంద్ర, నాయకులు జి. శ్రీనివాసులుకంబాలప్ప , ఆది నారాయణ రెడ్డి , జితేంద్ర ప్రతాప్ రెడ్డి, ఇమామ్ వలీ, లిపరంధామ శ్రీరాములు, ఈశ్వర్, హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కంటి చూపుతోనే అంపైర్ కి వార్నింగ్ ఇచ్చిన కుల్దీప్!



ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్ గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన అత్యంత ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో, కుల్దీప్ యాదవ్ ఓ వివాదాస్పద డీఆర్ఎస్ నిర్ణయంపై తన సహనాన్ని కోల్పోయిన సంఘటన హైలైట్‌గా నిలిచింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో మే 18న జరిగిన ఈ మ్యాచ్‌లో, గుజరాత్ బ్యాట్స్‌మన్ సాయి సుదర్శన్‌పై కుల్దీప్ గూగ్లీ బౌలింగ్ చేశాడు. ఎనిమిదో ఓవర్ తొలి బంతిలో బంతి ప్యాడ్‌లను తాకడంతో ఢిల్లీ ఆటగాళ్లు బిగ్గరగా ఎల్బీడబ్ల్యూకు అప్పీల్ చేయగా, ఆన్-ఫీల్డ్ అంపైర్ సమ్మతించలేదు. దీనికి ముందు రెండు బంతులకే ఢిల్లీ ఇప్పటికే ఒక రివ్యూను కోల్పోవడంతో కెప్టెన్ అక్షర్ పటేల్ స్వల్ప సంశయంతో అయినా, కుల్దీప్ విజ్ఞప్తి మేరకు మరోసారి రివ్యూ తీసుకోవాలని నిర్ణయించాడు. అయితే, రీప్లేలో బంతి లెగ్ స్టంప్‌ను తాకినట్లు కనిపించినా, అది అంపైర్ కాల్ పరిధిలోకి వచ్చిందని బాల్ ట్రాకింగ్ సూచించింది. దీంతో అంపైర్ నిర్ణయం అమలులో ఉండగా, కుల్దీప్ తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. ఆయన ప్రత్యక్షంగా అంపైర్‌ను ఎదిరించడమే కాకుండా, తన భావోద్వేగాలను నిరోధించుకోలేకపోయాడు. దీనిపై అక్షర్ పటేల్ కుల్దీప్‌ను శాంతపరచాల్సి వచ్చింది, కాగా ఫాఫ్ డు ప్లెసిస్ కూడా పరిస్థితిని సమీక్షించేందుకు అక్కడికి వచ్చాడు. ఈ చర్యల వల్ల కుల్దీప్ యాదవ్ ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు తేలితే,



అతనిపై శిక్ష విధించే అవకాశాలు ఉన్నాయి. ఈ సంఘటనలో ప్రధానంగా పిచ్ ఫ్లాట్‌గా ఉండటంతో వికెట్లు తీయడం కష్టమైన పరిస్థితిలో, అలాంటి బిగ్ వికెట్ ఒకటిని కోల్పోవడం కుల్దీప్‌కు ఆవేశానికి దారితీసింది. ఇదే సమయంలో గుజరాత్ ఓపెనర్లు శుభ్‌మాన్ గిల్-సాయి సుదర్శన్ గట్టి భాగస్వామ్యంతో మ్యాచ్‌ను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. రాహుల్ అజేయంగా 112 పరుగులు చేసి ఢిల్లీ స్కోరును 199/3కి చేర్చినప్పటికీ, గుజరాత్ ఛేజింగ్‌ను చెమట పట్టకుండా పూర్తిచేసింది. సుదర్శన్ 61 బంతుల్లో 108 పరుగులు (12 ఫోర్లు, 4 సిక్సర్లు)తో నాటౌట్‌గా నిలవగా, గిల్ 53 బంతుల్లో 93 పరుగులు (3 ఫోర్లు, 7 సిక్సర్లు)తో అజేయంగా నిలిచి గుజరాత్ టైటాన్స్‌కు 10 వికెట్ల విజయాన్ని అందించారు. ఈ విజయం ద్వారా తమ ప్లేఆఫ్ స్థానం ఖాయం చేసుకుంది. దీనితో పాటు , పంజాబ్ కింగ్స్ కూడా తమ అవకాశాలను బలోపేతం చేసుకున్నాయి. అవసరమైన దశలో వికెట్ తీయలేకపోయిన ఢిల్లీ క్యాపిటల్స్, ఈ ఓటమితో తీవ్ర ఒత్తిడికి లోనైంది. ఇప్పుడు వారు మిగిలిన రెండు మ్యాచ్‌లను తప్పనిసరిగా గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ వంటి జట్లు కూడా చివరి ప్లేఆఫ్ స్థానం కోసం పోటీ పడుతున్నాయి.

## ప్లే ఆఫ్స్ కింగ్ 'అయ్యర్'..

# ఐపీఎల్ చరిత్రలో తొలి కెప్టెన్‌గా రికార్డు..!



ఐపీఎల్‌లో అత్యుత్తమ ఆటతోనే కాదు కెప్టెన్సీతోనూ రికార్డు బద్దలు కొడుతున్నాడు శ్రేయాస్ అయ్యర్ నిరుడు కోల్‌కతా రైడర్స్ ను ఛాంపియన్‌గా నిలిపిన అయ్యర్.. ఈసారి పంజాబ్ కింగ్స్ ను టైటిల్‌కు మరింత చేరువ చేశాడు. అతడి సారథ్యంలో అదరగొడుతున్న పంజాబ్ ప్లే ఆఫ్స్‌కు దూసుకెళ్లింది. దాంతో, ఐపీఎల్ చరిత్రలోనే మూడు జట్లను ప్లే ఆఫ్స్ తీసుకెళ్లిన తొలి కెప్టెన్‌గా శ్రేయాస్ రికార్డు సృష్టించాడు. సారథిగా అతడు నాలుగు సీజన్లలో ప్లే ఆఫ్స్ ఆడనున్న సారథి కూడా అతడే కావడం విశేషం. పొట్టి ఫార్మాట్‌లో పరుగుల వరద పారిస్తున్న అయ్యర్.. ఐపీఎల్ కెప్టెన్‌గానూ విజయవంతం అయ్యాడు. 2019లో ఢిల్లీ క్యాపిటల్స్ సారథిగా వ్యవహరించిన అతడు జట్టును ప్లే ఆఫ్స్ చేర్చాడు. ఆ తర్వాత సీజన్‌లోనూ తన నాయకత్వ పటిమతో ఆకట్టుకున్న అయ్యర్ ఢిల్లీని ప్లే ఆఫ్స్ తీసుకెళ్లాడు. 17వ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ పగ్గాలు అందుకున్న అయ్యర్.. తన మార్క్ కెప్టెన్సీతో జట్టును గెలుపు తోవలో నడిపాడు. లీగ్ దశలో అన్ని జట్లకు షాకిస్తూ కోల్‌కతా ప్లే ఆఫ్స్‌కు



దూసుకెళ్లింది. నాకౌట్ పోరులోనూ అదే జోరు చూపించిన అయ్యర్ బృందం మూడోసారి ఐపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకుంది. అయితే.. కోల్‌కతా టైటిల్ క్రిడిట్ అంతా మెంటార్ గౌతం గంభీర్ కు వెళ్లడంతో చిన్నబుచ్చుకున్న అయ్యర్.. జట్టుతో కొనసాగేందుకు అభ్యంతరం తెలిపి మెగా వేలానికి వచ్చాడు. యూఏఈలో జరిగిన ఆక్షన్‌లో ఈ యంగ్‌స్టర్ అందరూ ఊహించినట్టే రికార్డు ధర పలికాడు. నాయకుడిగా అతడి అనుభవం తమ జట్టుకు పనికొస్తుందనుకున్న పంజాబ్ రూ. 26.75 కోట్లు చెల్లించి మరీ అయ్యర్‌ను దక్కించుకుంది.

కెప్టెన్ ఇన్నింగ్స్‌లతో..

ఐపీఎల్ ఆరంభం నుంచి టైటిల్ కోసం నిరీక్షిస్తున్న పంజాబ్ కింగ్స్ 2014లో ఫైనల్ ఆడింది. అయితే.. భారీ ఛేదనలో కోల్‌కతా నైట్ రైడర్స్ 3 వికెట్ల తేడాతో గెలుపొంది రెండోసారి ఛాంపియన్ అయింది. అప్పట్నుంచీ లీగ్ దశలోనే వెనుదిరుగుతున్న పంజాబ్ రాత మార్చేందుకు సిద్ధమయ్యారు అయ్యర్, కోచ్ రికీ పాంటింగ్ ఈ ఇద్దరి ఆధ్వర్యంలో పంజాబ్ సమిష్టిగా రాణిస్తూ ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది. అయ్యర్ సైతం కెప్టెన్ ఇన్నింగ్స్‌లతో అలరిస్తూ జట్టులో ఆత్మవిశ్వాసాన్ని నింపాడు. 12 మ్యాచుల్లో 174.69 స్ట్రయిక్ రేటుతో 435 రన్స్ కొట్టాడు. మే 18న రాజస్థాన్ రాయల్స్‌పై 10 పరుగుల విజయంతో పంజాబ్ ప్లే ఆఫ్స్‌కు చేరువైంది. అయితే.. ఆదివారం డబుల్ హెడర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై గుజరాత్ టైటాన్స్ 10 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ఒకే దెబ్బకు మూడు పిట్టలు అన్నట్టు గిల్ బృంద, అయ్యర్ సేనతో పాటు ఆర్సీబీ కూడా ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టింది. లీగ్ దశ చివరి రెండు మ్యాచుల్లో పంజాబ్ మే 24న ఢిల్లీతో, మే 26న ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది.


# ఆ రికార్డ్ సాధించిన తొలి కెప్టెన్? శ్రేయస్! టైటిల్ లక్ష్యంగా పరుగులు!

### దశాబ్ద కాలంగా నిరీక్షణ -ప్లేఆఫ్స్?కు పంజాబ్

2025 : పంజాబ్? కింగ్స్ కెప్టెన్? శ్రేయస్ అయ్యర్? అరుదైన ఘనతను సాధించాడు. 3 ఫ్రాంచైజీలను ఐపీఎల్? ప్లేఆఫ్‌కు తీసుకెళ్లిన మొదటి కెప్టెన్‌గా శ్రేయస్ నిలిచాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ విజయం సాధించి ప్లే ఆఫ్స్?కు చేరుకుంది. దాదాపు దశాబ్దకాలం తర్వాత పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్?లో ఆడనుంది. పంజాబ్ చివరిసారిగా 2014లో ప్లేఆఫ్‌కు చేరి ఫైనల్‌లో తలపడింది. అయితే, టైటిల్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓడిపోయింది.

### మొదటి కెప్టెన్‌గా శ్రేయస్

పంజాబ్ కింగ్స్?కు మొదటిసారి నాయకత్వం వహిస్తున్న శ్రేయస్ అయ్యర్ జట్టును ప్లేఆఫ్స్?కు తీసుకెళ్లాడు. గతేడాది కేకేఆర్ తరఫున టైటిల్ గెలుచుకున్నాడు. 2020 సీజన్‌లో ముంబయి ఇండియన్స్?తో జరిగిన ఫైనల్‌తో సహా రెండు సందర్భాల్లో దిల్లీ క్యాపిటల్స్‌ను ప్లేఆఫ్‌కు తీసుకెళ్లాడు.



### రికీ పాంటింగ్ చొరవతో

ఈ ఏడాది మెగా వేలానికి ముందే శ్రేయస్ కేకేఆర్?ను విడిచిపెట్టాడు. గత సీజన్?లో కోల్?కతాకు టైటిల్‌కు వచ్చినప్పటికీ, తనకు తగిన క్రెడిట్ లభించలేదని శ్రేయస్ అన్నాడు. ఈ కారణం వల్ల ఐపీఎల్? 2025 మెగా వేలంలోకి ప్రవేశించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. వేలానికి ముందు పంజాబ్ కింగ్స్?కు ఆస్ట్రేలియా బ్యాటర్ రికీ పాంటింగ్‌ను ప్రధాన కోచ్‌గా నియమించింది. ఇదివరకే దిల్లీ కేపిటల్స్ తరపున వీరి మధ్య భాగస్వామ్య ఉండడం వల్ల అయ్యర్‌ను కెప్టెన్‌గా తీసుకోవడానికి రికీ పాంటింగ్ ఆసక్తి చూపించాడు.

### రెండో అత్యంత ఖరీదైన ఆటగాడిగా

ఐపీఎల్ 2025 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్లకు శ్రేయస్‌ను కొనుగోలు చేసింది. దీంతో చరిత్రలో రెండో అత్యంత ఖరీదైన ఆటగాడిగా శ్రేయస్ నిలిచాడు. ఈ సీజన్‌లోని ఇతర ఖరీదైన ఆటగాళ్ల కాకుండా, అయ్యర్ కెప్టెన్‌గా, బ్యాటర్?గా అంచనాలకు మించి రాణిస్తున్నాడు. ఇప్పటివరకూ ఆడిన 12 మ్యాచ్‌ల్లో శ్రేయస్ 48.33 సగటుతో 435 పరుగులు చేశాడు. ఈ సీజన్?లో 174.70 స్ట్రైక్ రేట్‌తో 4 హాఫ్ సెంచరీలు చేసి నిలకడగా రాణిస్తున్నాడు. లఖనవూ సూపర్ జెయింట్స్ బ్యాట్స్‌మన్ నికోలస్ పూరన్ (34) తర్వాత ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన రెండవ ఆటగాడిగా శ్రేయస్ (27) నిలిచాడు.

## యువీ నుంచి గౌతీ వరకు

# ఈ స్టార్లకు 'నో ఫేర్?వెల్'

### అనూహ్య నిర్ణయాలతో ఫ్యాన్స్‌కి షాక్- తాజాగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ!



టీమ్ఇండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇటీవల టెస్ట్ క్రికెట్‌కి రిటైర్మెంట్ ప్రకటించి అందరికీ షాక్ ఇచ్చారు. ఈ ఇద్దరు లెజెండ్స్ కనీసం ఒక ఫేర్‌వెల్ మ్యాచ్ ఆడి తప్పుకుని ఉంటే బావుండేదని ఫ్యాన్స్ భావిస్తున్నారు. అయితే వీళ్లిద్దరూ వన్డే క్రికెట్‌లో కొనసాగనున్నట్లు చెప్పడం అభిమానులకు కాస్త ఊరట కలిగించే విషయం. దీంతో రోహిత్, విరాట్?ను మళ్లీ టీమ్?ఇండియా జెర్సీలో చూడవచ్చు. అయితే ఈ అవకాశం కూడా లేకుండా గతంలో కొందరు టీమ్ఇండియా ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్?కు రిటైర్మెంట్ ప్రకటించారు. ఆయా సిరీస్?ల్లో మధ్యలో తప్పుకున్న వాళ్లు కొందరైతే, జట్టులో చోటు కోల్పోయి వీడ్కోలు పలికిన వాళ్లు మరికొందరు. దీంతో వాళ్లకు ఫేర్?వెల్ మ్యాచ్? అనేది లేకుండా పోయింది. అలా ఫేర్‌వెల్ మ్యాచ్ ఆడకుండా కొందరు భారత స్టార్ క్రికెటర్లు రిటైర్మెంట్ తీసుకున్నారు. వాళ్లెవరో ఇప్పుడు చూద్దాం. రవిచంద్రన్ అశ్విన్ : 2024 బోర్డర్-గావస్కర్ ట్రోఫీ మధ్యలో అశ్విన్ రిటైర్మెంట్ తీసుకున్నాడు. ఆస్ట్రేలియా గబ్బాలో మూడో టెస్టు డ్రాగా ముగిసిన తర్వాత అశ్విన్ తన నిర్ణయం ప్రకటించాడు. అశ్విన్ చివరి వన్డే 2023 అక్టోబరులో చివరి టీ20 2022 నవంబరులో ఆడాడు. శిఖర్ ధావన్ : శిఖర్ ధావన్ 2024 ఆగస్టు 24న వీడ్కోలు మ్యాచ్ ఆడకుండానే రిటైర్మెంట్ ప్రకటించాడు. వన్డేల్లో అద్భుతంగా రాణించిన ధావన్, మూడు ఐసీసీ టోర్నమెంట్లలో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. చివరి వన్డే 2022లో, చివరి టెస్ట్ 2018లో ఆడాడు. అధికారిక వీడ్కోలు లేకుండానే అంతర్జాతయ క్రికెట్‌కి దూరమయ్యాడు.



### శిఖర్ ధావన్

ఎంఎస్ ధోనీ : లెజండరీ కెప్టెన్‌గా గుర్తింపు పొందిన ధోనీ 2020 ఆగస్టు 15న కరోనా లాక్‌డౌన్ సమయంలో రిటైర్మెంట్ తీసుకుని అందరినీ ఆశ్చర్యపరిచాడు. చివరి అంతర్జాతీయ మ్యాచ్ 2019 జులైలో ఆడాడు. ధోనీ వీడ్కోలు మ్యాచ్ ఆడే అవకాశం ఉంది. కానీ, నిశ్శబ్దంగా తప్పుకున్నాడు. ప్రస్తుతం ఐపీఎల్లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడుతున్నప్పటికీ అంతర్జాతీయ కెరీర్ వీడ్కోలు మ్యాచ్ లేకుండా ముగిసింది.



### ఎమ్?ఎస్ ధోనీ

హర్భజన్ సింగ్ : మాజీ ఆఫ్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా వీడ్కోలు మ్యాచ్ లేకుండానే రిటైర్ అయ్యాడు. 2011 తర్వాత చాలా తక్కువసార్లు భారత్ తరఫున ఆడే అవకాశం వచ్చింది. అయితే 2021లో రిటైర్మెంట్ ప్రకటించాడు. చివరి టెస్ట్ మ్యాచ్ 2015లో ఆడాడు. 2016 టీ20 ప్రపంచ కప్పు జట్టులో భాగమైనప్పటికీ ఆడలేదు. హర్భజన్ 2011 ప్రపంచ కప్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. చివరికి సరైన వీడ్కోలు లేకుండానే నిష్క్రమించాడు. యువరాజ్ సింగ్ : టీమ్ఇండియా 2011 ప్రపంచ కప్ హీరో యువరాజ్ సింగ్ 2019 జూన్‌లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకున్నాడు. అతడు 2017లో జట్టులోకి తిరిగి వచ్చాడు. కానీ, యో-యో టెస్టులో విఫలమైన తర్వాత శాశ్వతంగా టీమ్‌కి దూరమయ్యాడు. వీడ్కోలు మ్యాచ్ ఆఫర్ చేసినప్పటికీ యువరాజ్ నిరాకరించాడు.

### యువరాజ్ సింగ్

వీరేంద్ర సెహ్వాగ్ : డేరింగ్ బ్యాటింగ్‌కు పేరుగాంచిన వీరేంద్ర సెహ్వాగ్ 2013లో అన్ని ఫార్మాట్లలో చోటు కోల్పోయాడు 2015లో వీడ్కోలు మ్యాచ్ లేకుండానే రిటైర్ అయ్యాడు. తిరిగి దేశవాళీ క్రికెట్ ఆడినప్పటికీ భారత జట్టులోకి రాలేకపోయాడు.

### వీరేంద్ర సెహ్వాగ్

జహీర్ ఖాన్ : భారత పేస్ బౌలర్ జహీర్ ఖాన్ కూడా వీడ్కోలు మ్యాచ్ ఆడలేదు. 2011 ప్రపంచ కప్ తర్వాత టీమ్‌లో చోటు కోల్పోయాడు. తర్వాత అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడటం తగ్గింది. చివరికి 2015లో రిటైర్ అయ్యాడు. 2011 ప్రపంచ కప్‌లో అత్యధిక వికెట్లు తీశాడు. జహీర్ కోచింగ్, కామెంటేటర్‌గా వెళ్లే ముందు 2017 వరకు ఐపీఎల్‌లో కొనసాగాడు. గౌతమ్ గంభీర్ : 2007 టీ20 ప్రపంచ కప్, 2011 వన్డే వరల్డ్?కప్ గెలుపులో కీలక పాత్ర పోషించిన గౌతమ్ గంభీర్ వీడ్కోలు మ్యాచ్ లేకుండానే రిటైర్ అయ్యాడు. అతడి చివరి టెస్ట్ 2016లో జరిగింది. 2018లో అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యాడు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com